నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 23 ఏప్రిల్ 2023

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతకింది శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరిధాన్యాన్ని సుమారు 25 రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెడుతూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే ఇటీవల ఈదురుగాలులు, వర్షాలు అక్కడక్కడ పడంతో తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారని పేర్కొన్నారు. అలాగే గత కొద్ది రోజుల క్రితం వడగండ్ల వానతో మొక్కజొన్న, వరి, మామిడి పంటలు నెల వాలడంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి తగిన నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు హమాలీ ఖర్చులు, సుతీల్ ఖర్చులు కూడ చెల్లించాలని డిమాండ్ చేశారు.





ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ పట్టణాలు, గ్రామాల్లో శనివారం ముస్లింలు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అకాల వర్ష బీభత్సం















- భారీ వడగళ్ల వానకు వేల ఎకరాల్లో దెబ్బతిన్న వరిపంట
- నేలరాలిన మామిడికాయలు, వడ్లు
- పంట నష్టం అంచనా వేయాలని రైతులు వేడుకోలు

నవతెలంగాణ కొమురవెల్లి

కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్, రసూలాబాద్, తపస్ పల్లి, కొమురవెల్లి గ్రామలలో శనివారం సాయంత్రం భారీ వడగళ్ల వాన కురిసింది. వేల ఎకరాల్లో వరి, మామిడి, కూరగాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి తపస్‌పల్లి రిజర్వాయర్ చుట్టుపక్కల నీటి లభ్యత అధికంగా ఉండడంతో రైతులు వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. వడగళ్ల వాన బీభత్సం సృష్టించడంతో పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. మొన్నటి వరకు మొగిపురుగు ఉధృతితో పెట్టుబడి అధికమై రైతులు ఆగమాగమయ్యారు. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చే సమయానికి వడగళ్ల వర్షం కురిసి పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతినడంతో రైతులు ఆవేదనకు గురయ్యారు. అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని, ప్రభుత్వం తగిన నష్ట పరిహారం అందించాలని రైతులు వేడుకుంటున్నారు.

అకాల వర్షంతో తడిసిన ధాన్యం

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్: అకాల వర్షం తో తడిసిన ధాన్యం ఐకేపీ కొనుగోలు కేంద్రంలో నీళ్లలో కొట్టుకుపోయిన ఘటన నారాయణరావుపేట మండలం వ్యాప్తంగా శనివారం సాయంత్రం కురిసిన వడగళ్ల వానకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో రైతన్నకు అపార నష్టం చేకూరింది. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఇప్పుడిప్పుడే రైతులు వడ్లను కోసి ఆరబెట్టుకుంటుండగా, రాళ్ల వాన దెబ్బకు ఆ వడ్లన్ని తడిసి ముద్దయి పోయాయి. పంట పొలాల్లో కోతకు వచ్చిన వడ్లన్ని రాలిపోవడంతో రైతులు విచారం వ్యక్తం చేసారు. ప్రభుత్వం త్వరగా కొనుగోలుకేంద్రాలను ఓపెన్ చేసి వడ్ల కొనుగోళ్లు జరపాలని, వడగళ్ల వానతో నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

రైతన్న ఆగమాగం

నవతెలంగాణ-బెజ్జంకి: అకాల వర్షం వల్ల ఆరుగాలం కష్టపడిన రైతులు ఆగమాగమయ్యాడు. వరి పంటలను కోసి ధాన్యాన్ని గత వారం రోజులగా రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించి రాశులు పోస్తున్నారు. శనివారం మండలంలో కురిసిన అకాల వర్షం వరద ఉధృతికి కొనుగోలు కేంద్రాల్లోని వరిధాన్యం కొట్టుకుపోయింది. దీంతో రైతులు తీవ్ర అందోళన చెందారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వం ప్రకటన చేసినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన వరిధాన్యాన్ని ఎలాంటి అంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.





శుక్రవారం రాత్రి, శనివారం ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆయా గ్రామాల్లో గాలీదుమారంతో కూడిన వడగళ్ల వాన కురియడంతో వరి పంట దెబ్బతిన్నది. వరిచేలు నేలకొరిగాయి. మామిడికాయలు రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

వడగండ్ల వర్షం

నవతెలంగాణ-చేర్యాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చుంచనకోట, వీరన్నపేట, పోతిరెడ్డిపల్లి, ముస్త్యాల, పెద్దరాజుపేట, నాగపురి, కడవేరుగు, శభాష్ గూడెం గ్రామాలలో శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. ఈ వడగండ్ల వర్షానికి గ్రామాలలో వరి పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి. చేర్యాల నుండి జనగామ జిల్లా పడమటి కేశపురం వెళ్లే రోడ్డు మధ్యలో చెట్టు కూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

నంగునూరులో అకాల వర్షం

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలంలోని నంగునూరు, అక్కెనపల్లి గ్రామాల్లో శనివారం సాయంత్రం కురిసిన అకాల గాలీ దుమారంతో చేతికొచ్చిన వరి పంటకు నష్టం వాటిల్లింది. గాలీ దుమారంతో కురిసిన వానతో మామిడికాయలు నేలరాలాయి. గాలికి చెట్లు విరిగాయి. నంగునూరులో గోవర్ధన లక్ష్మణచారిఇంటి పైకప్పు రేకులు గాలికి క్రింద పడ్డాయి. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఉదయం నుండి తీవ్రంగా ఎండ ఉండడంతో వర్షం రావొచ్చని అనుమానంతో ఉన్న నిజంగానే విపరీతంగా గాలి ధాటికి నీడ, నిలువు కోసం రైతులు ఉరుకులు, పరుగులు తీశారు. ఈ విషయంపై రెవిన్యూ, వ్యవసాయ అధికారులను వివరణ కోరగా సోమవారం క్షేత్రస్థాయి పర్యటన చూసి నష్టపోయిన వివరాలు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

కంటతడి పెట్టిన అన్నదాతలు

నవతెలంగాణ వెల్దుర్తి: రాత్రి కురిసిన గాలి వానకు ఆరుగాలం పండించిన వరి పంట కోత దశలో ఉండగా రెండు రోజుల్లో వరి కోసే ప్రక్రియ మొదలు పెడతాం అనే క్రమంలో శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా ఆకాశంలో కారు మేఘాలు కమ్ముకొని ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో చేతికొచ్చిన పంట నేలపాలు అయిందని శనివారం అన్నదాతలు బోరన విలపిస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో మామిడి కాయలు తొక్కుల సీజన్ ఉన్నందున వారం రోజుల్లో కాయలు తెంపే ప్రక్రియ మొదలుపెట్టి క్రమంలో కాయలు కూడా నేల రాలడంతో లక్ష రూపాయలు పెట్టి లీజుకు తీసుకున్న మామిడి తోట ఈదురు గాలులకు మామిడికాయలు రాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరుకుంటున్నారు

ప్రభుత్వాసత్రిలో తల్లీ శిశువు మృతి





- వైద్యుల నిర్లక్ష్యమే కారణం
- మృతురాలి బంధువుల ఆరోపణ
- పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-సంగారెడ్డి: కాన్పు కోసం వచ్చిన గర్భిణీతో పాటు జన్మించిన మగ బిడ్డ కూడా ప్రాణాలు కోల్పోయిన అమానవీయ ఘటన సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో శనివారం జరిగింది. వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే ఈ దారుణం జరిగిందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం కిషన్ నాయక్ తండా వాసర్‌కు చెందిన రాథోడ్ రేణుక పురిటి నొప్పులతో ఈనెల 20న జిల్లా ప్రభుత్వాసత్రిలో చేరింది. మరుసటి రోజు శుక్రవారం ఆమెకు నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో ఆపరేషన్ చేసి డెలివరీ చేయాలని కుటుంబ సభ్యులు కోరగా.. సాధారణ ప్రసవం చేస్తామని వైద్యులు తెలిపారు. డెలివరీ చేస్తుండగా రేణకకు బీపీ, ఫిట్స్ వచ్చాయని.. ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చినా.. శిశువు మరణించిందని వైద్యులు నిర్ధారించారు. రేణుక పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చేర్చారు. చికిత్స పొందుతున్న ఆమె శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని మృతురాలి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. ఈ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

సిద్దిపేట తొలి గృహలక్ష్మి బుడగ జంగాలకే : మంత్రి

బేడబుడగ జంగాలు 86 మందికి ఇళ్ల పట్టాలు అందజేసిన మంత్రి

నవ తెలంగాణ - సిద్దిపేట



తొలి గృహలక్ష్మీ పథకం బుడగ జంగాలకే ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలోని గరీబోళ్లకు అన్నీ సౌలత్ లు కల్పించినట్లు, ప్రజా అవసరాలకు అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం బేడ బుడగ జంగాల అర్హులైన లబ్దిదారులు 86 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదోళ్లకు ఇళ్లు కట్టుకునేందుకు రూ.3 లక్షల నగదు అందిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ కాలనీ మంచి విలువైన భూమి, రాళ్లు, గుట్టలు మంచిగ చేసేందుకు దాదాపు 4 లక్షలు ఖర్చు అయ్యాయని అన్నారు. మీ కాలనీ లే అవుట్ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏదేమైనా మీరంతా సద్దితిన్న రేవు తలవాలని, నియత్ ఉంటే బర్కత్ ఉంటుందని అన్నారు. సిద్దిపేట ఎల్లమ్మ దేవాలయం నుంచి చిన్నకోడూర్ వరకూ నాలుగు లేన్ల రహదారి, బట్టర్ పై వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు, మీ కాలనీలో వార్డు బస్తీ దవాఖాన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీ ఇళ్లు శుభ్రంగా ఉన్నట్లే, మీ గల్లీ, పట్టణం శుభ్రంగా బాగుండాలని , ప్రతీ ఇంటి నుంచి చెత్తను వేర్వేరుగా చేసి ఇవ్వాలని కోరారు. బేడ, బుడగ జంగాలకు ప్లాట్లు చేయడంలో కృషి చేసిన అర్బన్ తహశీల్దార్ విజయ్ ను మంత్రి అభినందించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత-వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, మున్సిపల్ కౌన్సిలర్ బర్ల మల్లిఖార్జున్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో రైతు బ్యాంకు ఖాతాల్లో ధాన్యం డబ్బులు

వెల్కటూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనమని, నూకలు బుక్కమని తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవహేళన చేసి కారెడ్డ మాడిందని, రెండు రోజుల్లో రైతు బ్యాంకు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ అవుతాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. రైతు శ్రేయస్సు ప్రధాన ధ్యేయమని ముఖ్యమని సీఎం కేసీఆర్ ముందుకొచ్చి రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని వెల్కటూరు గ్రామంలో శనివారం సాయంత్రం జిల్లాలోనే మొదటి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ రోజు ధాన్యం ఆ రోజు కొనుగోళ్లు చేయాలని, లారీల ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పౌర సరఫరా, తహశీల్దారును ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన రెండు రోజులలో రైతు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీనిచ్చారు. గ్రామంలో ఇది వరకే చేపట్టిన అభివృద్ధి పనులు వివరించారు. అసంపూర్తిగా నిలిచిన గ్రామాభివృద్ధి పనులు వారంలో ప్రారంభోత్సవాలు చేసుకుందామని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి చెందిన పెంబర్తి మాధవికి రూ.5 లక్షల రూపాయల రైతుబీమా చెక్కు అందజేశారు.

ఆర్టీసీ వినూత్న ప్రయోగాలు

- 'విలేజ్ బస్ అధికార్ల' వ్యవస్థకు శ్రీకారం
- ఆర్టీసీ సౌకర్యాలు, పథకాలపై ప్రజలకు అవగాహన
- ప్రయాణికుల్ని ఆకర్షించేందుకు కండక్టర్లకు శిక్షణ
- ఉమ్మడి జిల్లాలో 473 గ్రామాలకు బస్సులు నడవట్లే
- ప్రయివేట్ వాహనాలే ప్రయాణికులకు దిక్కు

టీఎస్ఆర్టీసీ వినూత్న ప్రయోగాలు చేస్తోంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, సురక్షితమైన ప్రయాణం అందించడం, వివిధ రకాల రాయితీలివ్వడం ద్వారా ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తోంది. రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న సంస్కరణలన్నిటినీ మెదక్ రీజియన్ పరిధిలో అమలు చేస్తున్నారు. ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవడం, వారిని ఆకట్టుకోవడం ద్వారా ఆదాయం పెంచుకునేందుకు కండక్టర్లకు బ్యాంకర్లు, ఆర్థిక నిపులచేత శిక్షణ ఇప్పిస్తున్నారు. ఆర్టీసీ సౌకర్యాలు, అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి అవగహన కల్పించి ప్రయాణజకుల్ని పెంచుకునేందుకు 'విలేజ్ బస్ అధికార్ల' వ్యవస్థను తీసుకురావాలని చూస్తున్నారు. ఇప్పటికీ బస్సు మెఖం చూడని గ్రామాలు వందల సంఖ్యలో ఉన్నాయి. చాలా గ్రామాల ప్రజలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్టీసీ మెదక్ రీజియన్ పరిధిలో 8 బస్ డిపోలున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 643 బస్సులు నడుస్తున్నాయి. సంగారెడ్డి డిపోలో ఆర్టీసీ, హైర్ బస్సులు 89, జహీరాబాద్‌లో 94, నారాయణ ఖేడ్‌లో 63, మెదక్‌లో 102, నర్సాపూర్‌లో 31, గజ్వేల్‌లో 75, సిద్దిపేటలో 103, హుస్నాబాద్‌లో 51 బస్సులు నడుస్తున్నాయి. 8 డిపోల పరిధిలో ఆర్టీసీ బస్సులు 385 ఉండగా హైర్ బస్సులు 258 నడుస్తున్నాయి. మెదక్, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి, సిద్దిపేట డిపోల నుంచి జేబీఎస్, సికింద్రాబాద్, బీదర్ రూట్లలో నడుపుతున్నారు.

473 గ్రామాలకెళ్లని పల్లె వెలుగులు

ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు నడవని గ్రామాలు వందల్లో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 1602 గ్రామాలున్నాయి. వీటిల్లో ఇప్పటికీ 473 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు వెళ్లడంలేదు. చాలా గ్రామాల ప్రజలు ప్రధాన రహదారులపై ఉన్న స్టేజీల వద్దకెళ్లి ప్రయాణిస్తున్నారు. మెదక్ జిల్లాలో 469 గ్రామాలుండగా 92 గ్రామాలకు బస్సులు నడవట్లేదు. సిద్దిపేట జిల్లాలో 486 గ్రామాలుండగా 136 ఊర్లకు పల్లెవెలుగు పోవట్లేదు. సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామాలుండగా 245 ఊర్లకు బస్సులు పోవట్లేదు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయివేట వాహనాలైన జీపులు, ఆటోలు ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్నారు. విద్యార్థులు మండల కేంద్రాల్లోని విద్యా సంస్థల్లో చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు తాము పండించిన సరుకుల్ని పట్టణాలకు తీసుకెళ్లడం, తమకు అవసరమైన ఎరువులు, విత్తనాలు తెచ్చుకోవడానికి ప్రయివేట్ వాహనాను ఆశ్రయిస్తున్నారు. ఆటోలు, జీపుల్లో పరిమితికి మించి ప్రయాణించాల్సి వస్తుంది. తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణనష్టమేర్పడుతుంది. ఆర్టీసీ చేపడుతున్న ప్రయోగాల ద్వారా ఇకనైనా పల్లెలకు ఆర్టీసీ బస్సులు నడపేందుకు డిపోల స్థాయిలో చర్యలు తీసుకోవాలని పలువు రు ప్రయాణికులు కోరుతున్నారు. బస్సు లు నడవక ఇబ్బందులు పడుతున్న ప్రజలు నారాయణఖేడ్, జహీరాబా ద్, సదాశివపేట, ఆందోల్ వంటి మున్సిపాలిటీలతో పాటు న్యాల్కల్, పుల్కల్, మనూరు ప్రాంతాల్లో బస్సుల కోసం ఆందోళనలు జరిగాయి. సంగారెడ్డి పాత జిల్లా కేంద్రం నుంచి సీఎం నియోజక వర్గమైన గజ్వేల్‌కు పల్లె వెలుగు బస్సులు తప్ప ఎక్స్‌ప్రెస్ బస్సులు నడవట్లేదు. నిత్యం నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, సిద్దిపేటకు వెళ్లే ప్రయాణికులు ఆర్డీనరీ బస్సులతో ఇబ్బందులు పడుతు న్నారు. సంగారెడ్డి నుంచి సిద్దిపే టకు వెళ్లేందుకు కూడా నేరుగా ఎక్స్‌ప్రెస్ బస్సులు నడువట్లేదు. హన్మకొండ బస్సు ఒకటి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది.

ప్రయోగాలు ఫలితాలిచ్చేనా

ఆర్టీసీలో ఎండీ సజ్జనార్ బాధ్యతలు చేపట్టాక అనేక ప్ర యోగాలు చేస్తున్నారు. సంస్థను నష్టాలోంచి కాపాడడమే కాకుండా ప్రయాణికులకు మెరుగైన సేవలందిం చడం కోసం ప్రయత్నిస్తున్నారు. తాజా గా 'విలేజ్ బసు అధికారి' అనే వ్యవస్థను తెచ్చారు. మే 1 నుంచి ప్రతి గ్రామానికి ఒక బస్ అధికారి విధులు నిర్వహించేలా విధి విధానాలు రూపొందించారు. విలేజి బస్ అధికార్లు ప్రజలతో సమావేశాలు నిర్వహించి ఆర్టీసీ సౌకర్యాలు, వివిధ పథకాల గురించి అవగహన కల్పిస్తారు. ఇప్పటికే గర్భిణులు, వృద్ధులు, జర్నలిస్టులు, స్వాతంత్ర్య సమరయోధులు, సీనియర్ సిటీజన్స్‌కు రాయితీలిస్తున్నారు. ప్రమాద బీమా సదుపాయాలున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1600 వరకు బస్ అధికారుల్ని నియమించాల్సి వస్తుంది. అదే విధంగా ప్రయాణికుల్ని ఆకర్షించేందుకు కండక్టర్లకు బ్యాంకర్లు, ఆర్థిక నిపుణుల చేత శిక్షణ ఇప్పిస్తున్నారు. మెదక్ రీజియన్ పరిధిలో 1186 మంది కండక్టర్లకు శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే



కార్గో సేవలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. విలేజ్ బస్ అధికారి, కండక్టర్ల శిక్షణ కూడా మెరుగైన ఫలితాలు సాధించే అవకాశముందంటున్నారు. ఇటీవల బస్సుల్లో జీపే, పేటీమ్ ద్వారా టికెట్ తీసుకునే ఆన్‌లైన్ పద్ధతిని తీసుకొచ్చారు. కొన్ని బస్సుల్లో పైలెట్ ప్రయోగాత్మకంగా అమలు చేసినా పెద్దగా సక్సస్ అయినట్లు లేదు.

ఆర్టీసీ ప్రయాణమే సురక్షితం: ఎస్.సుదర్శన్, మెదక్ రీజియన్ మేనేజర్

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడమే సురక్షితం. ఆర్టీసీ అనేక సౌకర్యాలు కల్పిస్తుంది. వివిధ పథకాల ద్వారా రాయితీలిస్తుంది. ప్రయాణుకుల రద్దీని బట్టి బస్సులు నడుపుతున్నాం. ఊర్లకు కూడా పల్లె వెలుగు నడుపుతున్నాం. ఇంకా అవసరమున్న ఊర్లకు బస్సుల్ని నడిపేందుకు ప్రయత్నిస్తాం. రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న సంస్కరణలను మెదక్ రీజియన్‌లో అమలు చేస్తున్నాం. ఇటీవల కండక్టర్లకు శిక్షణ ఇచ్చాం. 'విలేజ్ బస్ అధికార్ల' వ్యవస్థ వల్ల కూడా మంచి ఫలితాలొస్తాయి.

డిపోలు	ఆర్టీసీ బస్సులు	అద్దె బస్సులు
మెదక్	35	67
నర్సాపూర్	26	5
సిద్దిపేట	46	57
గజ్వేల్	47	28
దుబ్బాక	27	8
హుస్నాబాద్	30	21
సంగారెడ్డి	66	23
జహీరాబాద్	61	33
నారాయణఖేడ్	47	16
మొత్తం	**385**	**258**
జిల్లా	**గ్రామాలు**	**బస్సులు వెళ్లనిఊర్లు**
సిద్దిపేట	486	136
సంగారెడ్డి	647	245
మెదక్	469	92
మొత్తం	**1602**	**473**

మరో ప్రపంచం సాధ్యమే అని నిరూపించిన నేత లెనిన్

- లెనిన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

రష్యాలో పెట్టుబడిదారీ సమాజాన్ని కూల్చి సోషలిస్టు సమాజాన్ని నిర్మించిన గొప్ప సిద్ధాంతవేత్త, పోరాటయోధుడు కార్మిక వర్గానికి మరో ప్రపంచం ఉందని నిరూపించిన గొప్ప నాయకుడు లెనిన్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శని వారం సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యాలయంలో లెనిన్ 153వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1870 ఏప్రిల్ 22న జన్మించిన లెనిన్ 1924లో మరణించారని తెలిపారు. ప్రపంచ మానవాళికి సిద్ధాంతాన్ని మార్క్స్ అందిస్తే దాన్ని ఆచరణలో అమలు పరిచి కష్టజీవుల రాజ్యం ఎలా ఉంటుందో రష్యాలో నిర్మించి ప్రపంచానికి చూపించిన గొప్ప సిద్ధాంతవేత్త పోరాటయోధుడు లెనిన్ అని కొనియాడారు. రష్యాలో కార్మిక వర్గాన్ని ఏకం చేసి దోపిడీకి గురవుతున్న పీడిత ప్రజానీకాన్ని ఏకం చేసి పెట్టుబడిదారీ విధానాన్ని కూల్చి దాని స్థానంలో సోషలిస్టు సమాజాన్ని నిర్మింపజేసిన గొప్ప స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలతో అనుసంధానం చేసి కార్యాచరణతో ప్రజలను ముందుకు నడిపిన నాయకుడని అన్నారు. ప్రపంచ మానవాళికి విముక్తికి, సకల సమస్యల పరిష్కారానికి కమ్యూనిజం మార్గమని అని నిరూపించిన ఆ పోరాట యోధుని విప్లవ స్ఫూర్తితో బలమైన కార్మిక వర్గ పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారి విధానమే అంతిమం అని అనుకున్న సామ్రాజ్య వాదానికి ప్రపంచానికి మరోప్రపంచం ఉంది అని రష్యా విప్లవం తర్వాత అనేక దేశాలలో దేశవిముక్తి పోరాటాలు జరిగాయని,విముక్తి సాదించాయని అన్నారు.దేశంలో బిజెపి మతోన్మాద శక్తులు ప్రజల ఐక్యతను,చీలికలు తెచ్చి ప్రజలపై దాడులు చేస్తూ,భారాలను మోపుతున్నారన్నారు.దేశాన్ని తాకట్టు పెట్టే విధానాలకు వ్యతిరేకంగా లెనిన్ స్ఫూర్తి తో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో దేశ రక్షణ కోసం పోరాడాలన్నారు. ఈ సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, మాజీ జడ్పీటిసి దాసరి కళావతి, రాళ్ళబండి శశిధర్,సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొద్దుబర్ల భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,బద్ది పడిగ క్రిష్ణా రెడ్డి,బండకింది అరున్ కుమార్,తిప్పారపు శ్రీనివాస్,చొప్పరి రవికుమార్,దాసరి ప్రశాంత్, అత్తిని శారద తదితరులు పాల్గొన్నారు.

మంజీరా గరుడ గంగ పుష్కరా లు



నవతెలంగాణ మెదక్ రూరల్: మెదక్ మండలం పేరూరు గ్రామంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం వద్ద నిర్వహిస్తున్న మంజీరా గరుడ గంగ పుష్కరాల కార్యక్రమంలో కుటుంబ సమేతంగా సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరై పుష్కర స్నానాలను ప్రారంభించారు. పుష్కరాల కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కి నిర్వాహకుడు దోర్బల రాజమౌళి శర్మ, సర్పంచ్ జానకి రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వానం పలికారు. అనంతరం మంజీరా నది తీరానికి కుటుంబ సమేతంగా వెళ్లిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కు వేద పండితుల వేదమంత్రాల మధ్య పుష్కర స్నానం ఆచరించారు. ఎమ్మెల్సీ కుటుంభ సభ్యులు ఎమ్మెల్యే అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సరస్వతి విద్యాపీఠం వద్ద మంజీరా గరుడ గంగ పుష్కరాలు ప్రారంభవం కావడం చాలా ఆనందంగా ఉందని, 12 ఏండ్ల క్రితం ఇక్కడ జరిగిన పుష్కరాలలో అప్పటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ పాల్గొన్నారని, తెలంగాణ వ్యాప్తంగా అన్ని నదుల పుష్కరాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి లావణ్య రెడ్డి సర్పంచులు మహిపాల్ రెడ్డి, యామిరెడ్డి, నోముల శ్రీకాంత్, సాయ గౌడ్, శ్రీను నాయక్,ఎంపీటీసీ చిట్యాల శ్రీనివాస్, యువ నాయకులు ప్రశాంత్ ఉన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ -పాపన్నపేట

కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చీకొడ్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయకుమార్ కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన బొయిని శ్రీలత(30) దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్ని రోజులుగా శ్రీలతను భర్త సంగమేశ్వర్, అత్త అనసూయ, మరిది సాయిబాబా కలిసి అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీలు సైతం జరిగాయి. ఈ విషయమై ఈ నెల 20వ తేదీన రూ.4 లక్షలు ఇవ్వాలని డబ్బు కోసం భర్త సంగమేశ్వర్ తనను కొడుతున్నాడని శ్రీలత తన తండ్రి గోపాల్‌కు చేసింది. దీంతో గోపాల్ తన భార్యను తీసుకొని సమస్య పరిష్కారం కోసం శుక్రవారం కూతురు ఇంటికి వచ్చాడు. సంగమేశ్వర్ మళ్లీ ముగ్గురితో గొడవ పడ్డాడు. గొడవ అనంతరం తమ కూతురిని వారి ఇంటికి తీసుకువెళతానని గోపాల్ కోరగా సంగమేశ్వర్ అందుకు అంగీకరించలేదు. దీంతో గోపాల్ ఇంటికి వెళ్లిపోయాడు. మనస్థాపం చెందిన శ్రీలత రాత్రి సమయంలో ఇంట్లో ఓ దూలానికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. శనివారం ఉదయం కుటుంబీకులు గమనించి శ్రీలత తండ్రి గోపాల్‌కు సమాచారం అందించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. శ్రీలత తండ్రి గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

తెలంగాణ రాష్ట్ర నూతన పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా ఉద్యమకారుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఇటీవలే సీఎం కేసీఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ యాదవ్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకి గెల్లు శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




నవతెలంగాణ

2

సంగారెడ్డి

ఆదివారం 23 ఏప్రిల్ 2023



బూస్టర్ డోస్ సిద్ధం



నవతెలంగాణ-సంగారెడ్డి

కరోనా వ్యాధి నియంత్రణలో భాగంగా జిల్లాలో 18 ఏండ్లు పైబడి రెండు డోసులు వ్యాక్సిన్ తీసుకుని, బూస్టర్ డోసు తీసుకోని వారందరికీ రేపటి(సోమవారం) నుంచి బూస్టర్ డోస్ (కార్బియక్స్ వ్యాక్సిన్) ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నాలుగు కేంద్రాలలో బూస్టర్ డోస్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జహీరాబాద్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, సంగారెడ్డి మార్క్స్‌నగర్‌లోని యుపిహెచ్‌సి, పటాన్చెరు, నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రులలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 3:00 గంటల వరకు బూస్టర్ డోస్ ఇస్తారని ఆయన తెలిపారు. గతంలో రెండు డోసులు తీసుకుని బూస్టర్ డోసు తీసుకోని వారందరూ బూస్టర్ డోసుకు అర్హులని తెలిపారు. కోవ్యాక్సిన్, కోవి షీల్డ్, తీసుకున్న వారు కూడా బూస్టర్ డోస్ గా కార్బియక్స్ వ్యాక్సిన్ ను తీసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో బూస్టర్ డోసు తీసుకోని వారందరూ విధిగా బూస్టర్ డోస్ తీసుకుని కరోనా వ్యాప్తి నివారించడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.



కుంభమేళాకు పటిష్ట ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ఉత్సవ పుణ్యక్షేత్రమైన మంజీరా నది తీరాన గల రాఘవపూర్ - ఉన్నాపూర్ శివారులోని సరస్వతి పంచవటి క్షేత్రంలో రేపటి నుంచి(సోమవారం) నుంచి ప్రారంభం కానున్న కుంభమేళాకు పటిష్ట ఏర్పాటు చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ సూచించారు. ఈ మేరకు శనివారం గరుడ గంగా కుంభమేళా ఏర్పాట్లను డీఎస్పీ, మండల నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కుంభమేళకు వివిధ రాష్ట్రాల నుంచి వేదలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తారని.. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈనెల 28న తెలంగాణ వైద్య ఆర్థిక శాఖ మంత్రి టి. హరీశ్‌రావు కూడా ఈ మేళకు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ పరిశీలనలో జహీరాబాద్ డీఎస్పీ రఘు, జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్ , ఎస్సై వినయ్ కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, బీఆర్ఎస్ నాయకులు మాతంశెట్టి రాజ్‌కుమార్, ప్రవీణ్, సయ్యద్ షకీల్, రవి కుమార్, సుధాకర్ రెడ్డి, మహ్మద్ అలీ తదితరులున్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-జహీరాబాద్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని.. దాన్ని ఏ విధంగా కాపాడుకోవాలన్నదే లక్ష్యంగా ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు నిర్వహించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.ప్రతాప్ కుమార్ అన్నారు. శనివారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు జన విజ్ఞాన వేదిక మరియు సీడియా సంస్థల ఆధవర్యంలో జహీరాబాద్ పట్టణంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది 'ప్రపంచం మీద పెట్టుబడి పెట్టండి' అనే అంశంతో ఈ ధరిత్రీ దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. కొందరి కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వాలు స్వార్థ ప్రయోజనాల కోసం సహజవనరుల ను ఇష్టానుసరంగా, విచక్షానారహితంగా సరియైన శాస్త్రీయ అవగాహన ముందుచూపు లేకుండా మానవాళి మనుగడకు ఆధారం అయిన నింగి, నీరు, గాలి, నీరు కలుషితం అయ్యాయన్నారు. పరిశ్రమలు, వాహనాలు మొదలైన వాటినుంచి వెలువడుతున్న క్లోరో ఫ్లోరో కార్బన్‌లు భూ గ్రహాన్ని మరింత వీడెక్కిస్తున్నాయని తద్వారా పర్యావరణంలో పెను మార్పులు చేసుకోవడమే కాకుండా మంచు పర్వతాలు కరిగి వరదలు రావడం, సముద్ర నీటి మట్టం పెరిగి తీరం లో ఉన్న నగరాలు, పట్టణాలు మునిగి పోతున్నాయన్నారు. భవిష్త్తులో మరిన్ని నగరాలకు పెను ముప్పు పొంచి ఉందన్నారు. చెట్లను విచ్చణా రహితంగా నరకడం వలన ఋతువుల్లో మార్పులు, అకాల వర్షాలు, తుఫానులు, సునామీలు, భూకంపాలు ఏర్పడుతున్నాయని.. అంటే మానవుడు తను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుకుంటున్నాడని అన్నారు. కాబట్టి సాధ్యమైనంత వరకూ ప్లాస్టిక్ వినియోగాన్ని, పెట్రోలియం, సహజ వాయువు (గాస్) లాంటి వనరులను వాడకాన్ని తగ్గించి, సహజంగా లభించే సోలార్ విద్యుత్ ను విండ్ విద్యుత్‌ను ఉపయోగంచుకోని తమ అవసరాలను తీర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమములో వివిధ కళాశాల ల విద్యార్థులు సుష్మా, సౌజన్య, మాధవి, శిఫా, సబా, మెహక్, క్రిష్ణవేనీ, అనురాధ, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సు అమ్మలాంటిది

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఆర్టీసీ బస్సు అమ్మలాంటిది అని.. అది ప్రయాణికులను క్షేమంగా ఇంటికి చేరుస్తుందని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ అన్నారు. ఎండి సజ్జనార్ ఆదేశాలతో ఆర్ఎం సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఏప్రిల్ చాలెంజ్‌లో డిప్యూటీ ఆర్ఎం దైవదినం, డిపో మేనేజర్ మల్లేషయ్యతో పాటు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రయాణికులను చిరునవ్వుతో స్వాగతించాలని.. డ్రైవర్లు, కండక్టర్లే ఆర్టీసీకి బ్రాండ్ అంబాసిడర్లన్నారు. ఏఎంటి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకు సేవలతో లబ్ధి పొందండి

నవతెలంగాణ-జిన్నారం

బ్యాంకులు అందించే సేవలతో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని.. పూర్తిస్థాయిలో బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జనరల్ మేనేజర్ కేతఃసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. మండలంలోని సోలకపల్లిలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జిన్నారం శాఖ మేనేజర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన 'గ్రామసభ- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలు' అనే అంశంపై శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పీఎంజెజెబివై, పిఎంజెబివై, ఇన్సూరెన్స్, క్రాప్‌లోన్స్ తదితర విషయాలపై సమయానుకూలంగా స్పందిస్తూ ఆయా సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ఖాతాదారులందరికీ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు విస్తృత స్థాయి సేవలు అందించడంలో ముందు వరుసలో ఉందన్నారు. జిన్నారం ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ రాజు నాయక్ బృందం తమ బ్యాంకుకు సంబంధించిన వివిధ రకాల సేవలను ఈ సందర్భంగా గ్రామ సభలో వివరించారు. ఈ సందర్భంగా పి ఎంజెజెబివై ఇన్సూరెన్స్ కిందట శివనగర్, కొర్లకుంట గ్రామాలకు సంబంధించి అనసూయ, రాజుల కుటుంబాలకు అధికారులు రెండు లక్షల రూపాయలు చొప్పున మొత్తం రెండు కుటుంబాలకు కలిపి నాలుగు లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేత ప్రభాకర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జిన్నారం శాఖ మేనేజర్ రాజు నాయక్, బ్యాంక్ సిబ్బంది అధికారులు, పలువురు ఖాతాదారులు, రైతులు పాల్గొన్నారు.

ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



- ఘనంగా రంజాన్ వేడుకలు
- పలుచోట్ల ఈద్గాలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే మాణికరావు, ఎంపీ బి.బి పాటిల్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్, సీడీసీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్, ఎంపీపీ గిరిధర్ రెడ్డి, టీపీసీసీ నాయకులు వై నరోత్తం, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైనారిటీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాం క్షలు తెలి పారు. ఓర్పు, సహనం, ఐకమత్యం, శాంతి, సోదర భావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అన్నారు. ఈ కార్య క్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ షేక్ ఫరీద్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, నామ కిరణ్, నాయకులు గోవర్దన్ రెడ్డి, వెంకటేశం, నామ రవికిరణ్, మిథున్ రాజ్, ఇజ్రాయేల్ బాబీ, నర్సింహ గౌడ్, వరాలు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని హాస్టల్ గడ్డ ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, నరసింహులు మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ అంజద్, కౌన్సిలర్ షేక్ సాబేర్, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ ముస్తఫా, టిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, అజీమ్, విట్టల్, ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు.

జోగిపేట : ఆందోల్-జోగిపేట మున్సిపల్‌లోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ పురస్కరించుకుని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. కోఆప్షన్ నెంబర్ ఎండీ. ఫైజల్, సోదరుడు ఎండీ. లాయక్ స్వగృహంలో ఏర్పాటుచేసిన విందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి, బిక్షపతి తదితరులతో కలిసి హాజరయ్యారు.

న్యాల్‌కల్ : మండలంలోని న్యాల్‌కల్, చాల్కి, హద్నూర్, ముంగి, రేజింతల్, కల్‌బేమల్, అత్నూర్, మామిడ్గి గ్రామాల్ల ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ పండుగను ఘనం గా నిర్వహించారు. ఉదయమే ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లో గల ఈద్గా వద్ద అల్లా దువాతో ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు అలై బలై చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. గణేష్ పూర్‌లో మైనార్టీ నాయకుడి గౌసొద్దిన్ ఇంటికి వెళ్లి యువ నాయకుడు వినోద్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే కలిసిన నాయకులు..

రంజాన్‌ను పురస్కరించుకుని పలువురు నాయకులు జహీరాబాద్ ఎమ్మెల్యే కె. మాణిక్‌రావును క్యాంపు కార్యాలయంలో కలిశారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మైనార్టీ కమిషన్ సభ్యుడు ఎండి తన్వీర్‌ను జహీరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ న్యాల్కల్ మండలాధ్యక్షులు రవీందర్, భాస్కర్, ముంగి సయ్యద్ షకీల్ , సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్, రాజ్ కుమార్, వసీం, అప్పారావు పటేల్, దేవదాస్, గోపాల్, విశ్వనాథ్, ఆయా గ్రామాల ముస్లిం సోదరులు కలిశారు.

సదాశివపేట : రంజాన్ పండుగను పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలోని పాత మండల ఆఫీస్ వద్ద గల ఈద్గా, సిద్దాపూర్ కాలనీలోని ఈద్గా మరియు మహబూబ్ పాషా ముషద్ దర్గాలో పట్టణంలోని ముస్లింలందరూ శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు వైస్ చైర్మెన్ చింత గోపాల్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, వార్డ్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర హ్యాండ ల్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ తనయుడు సాయికుమార్, బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధాపూర్ కాలనీల్లోని ప్రధాన ఈద్గాల వద్ద ముస్లిం సోదరులను మర్యాద పూర్వకంగా కలిసి.. ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హిందూ, ముస్లిం సోదరులు కలిసి రంజాన్ పండుగ విందుల్లో పాల్గొని బిర్యాని, పేనీలతో తయారుచేసిన సుర్ కుర్మా పాయసాన్ని సేవించారు. కాగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణంలోని రెండు ఈద్గాల వద్ద పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, విద్యాసాగర్ రెడ్డి, రవికుమార్, ఆకుల శివకుమార్, మోబిన్, నస్రిన్, సమ్మి జున్ను, మైనార్టీ పెద్దలు అక్బర్ హుస్సేన్, అశ్వక్, మాజీ కౌన్సిలర్ మక్సుద్, దర్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రఫీ, ఎంఐఎం అధ్యక్షులు గౌస్ పాషా, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, యువత అధ్యక్షులు బిట్ల ప్రేమ్ కుమార్ , కొత్త గొల్ల సోము , తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : ఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోనూ ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్ ఇంటికి, జి.హుక్రణ గ్రామంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విందుకు ఎంబీర్ ఫౌండేషన్ చైర్మెన్ మహారెడ్డి రోషన్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, నాయకులు శివకుమార్, అక్రం ఖాన్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్ పాల్గొన్నారు.

పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సురేష్ షెట్కర్ మరియు నగేష్ షెట్కర్, పీసీసీ సభ్యులు శంకరయ్యా స్వామిలు శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అశ్వక్ సెట్, జెడ్పి మాజీ కోఆప్షన్ సభ్యులు రసీద్, తాహిర్, మోయిన్ ఖాన్, కౌన్సిలర్ సద్దాం ఇంటికి వెళ్లి ప్రత్యేక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, మాజీ ఎంపీపీ బాల కిషన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు పటేల్, ఖేడ్ నియో జకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఖేడ్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, గుత్తి రమేష్, బీఎస్పీ వీరశెట్టి, ఖేడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు పటేల్, ఖేడ్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, గుత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కేంద్రంలో శనివారం నిర్వహించిన రంజాన్ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరిలో స హెూదర భావాన్ని పెంపొం దిస్తూ, సమానత్వం, సమైక్యత స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షిస్తూ అల్లా అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ ఎంపీపీ ఆల్కరి సత్యనారాయణ, మాజీ జిల్లా కోప్షన్ రషీద్, అశోక్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్, శంకర్ సెట్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్, అంజిరెడ్డి వైస్ చేర్మెన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, తయార్ అలీ, శ్రీకాంత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు పాల్గొన్నారు.

జిన్నారం : సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, జిన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్ అంతి రెడ్డిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈద్గాల వద్ద ప్రార్థనలు, ఉదయం నుంచి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం లాంటి సందడి సందడి వాతావరణం కనిపించింది. మండల కేంద్రమైన జిన్నారంలోని నమాజ్ గడ్డ వద్దగల ఈద్గాలో శనివారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి జిన్నారం ఉపసర్పంచ్ సంజీవ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు అలయ్ బలయ్ చేస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బ్రహ్మేందర్ గౌడ్, నర్సింగ్ రావు, నిఖిల్ గౌడ్, మైనార్టీ నాయకులు పాషా పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రమైన గుమ్మడిదలతో పాటు బొంతపల్లి, వీరన్న గూడెం, దోమడుగు, అన్నారం, కానుకుంట, నల్లవల్లి, ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు శనివారం ఆయా ఈద్గాల వద్ద మత పెద్దలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : మండల పరిధిలోని కోహిర్, బిలాల్పూర్, మన్యర్ పల్లి, మదిరి, దిగ్వాల్, కావేలి గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థన చేసి.. ఒకరికొకరు అలైబలై ఇచ్చుకున్నారు.

మెదక్‌డెస్క్ : పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం నాడు ముస్లిం మైనార్టీ సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరిపారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికి ఒకరు అలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అనారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ప్రార్థనలు మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగాయి. ఈ పండుగ మంచి వాతావరణంలో ఘనంగా జరుపుకునేందుకు సహకరించిన పోలీస్ సిబ్బందికి ముస్లిం సోదరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.


జహీరాబాద్


జోగిపేట


సదాశివపేట


సంగారెడ్డి


నారాయణఖేడ్


గుమ్మడిదల


నారాయణఖేడ్


న్యాల్‌కల్


నారాయణఖేడ్


కోహిర్


న్యాల్‌కల్


జిన్నారం


పుల్కల్

ఆరో రోజుకు వీవోఏల సమ్మె







నవతెలంగాణ-జోగిపేట

తమ సమస్యల పరిష్కారం కోరుతూ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి ఆరో రోజుకు చేరింది. అయితే శనివారం పలు చోట్ల సమ్మెలోనే రంజాన్ పండుగ చేపట్టారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించేంత వరకు తమ సమ్మె ఆగదని స్పష్టం చేశారు.

ఐకేపీ వీవోఏల డిమాండ్లపై ప్రభుత్వం దిగిరావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆరోరోజు నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. వీవోఏలు కొన్నేండ్లుగా ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నా.. వారి సమస్యలపై జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండల అధ్యక్షులు మల్లయ్య, విజయ, ఆంజనేయులు, వాసవి, లాయక్, అశోక్, కవిత, భాగయ్య మానస, చంద్రిక, అనిత, వీరమని, పోచయ్య సంజీవులు, సునిత, స్వప్న, లక్ష్మి, సువర్ణ, సుప్రియ హర్ష, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆరో చేపట్టిన వీవోఏల సమ్మెలో సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు పాల్గొని రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకేపీ వీవోఏలు రాష్ట్ర ఆరు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వీవోఏలతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తున్నదని మండిపడ్డారు. ఏండ్ల తరబడి సెర్పులో పనిచేస్తున్నా.. ఉద్యోగులుగా గుర్తించట్లేదని మండిపడ్డారు. ఎస్‌హెచ్‌జిలకు వీఎల్ఆర్ అభ్యాసం డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలనా న్నరు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య భద్రత కల్పిం చాలని కోరారు. లేని యెడల మే 03న కలెక్టరేట్ ముట్టడితో పాటు.. పెద్ద సంఖ్యలో వీవోఏలను సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి శ్రీను, మండల అధ్యక్షులు సంజీవులు, సహాయ కార్యదర్శి ప్రవీణ్, మధుకర్, లక్ష్మి, చందన, లక్ష్మి, సంగీత తదితరులు ఉన్నారు.

గుమ్మడిదల : ఐకేపీ వీవోఏలు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా వీవోఏల సంఘం మండలాధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. వెంటనే వీవోఏల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

నిరుద్యోగం, పేదరికాన్ని పెంచి పోషించేది

పెట్టుబడుదారి వ్యవస్థే..

- డీవైఎఫ్ఐ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్బాస్



నవతెలంగాణ-సంగారెడ్డి

నిరుద్యోగం, పేదరికాన్ని పెంచి పోషించేది పెట్టుబడిదారి వ్యవస్థే అని డీవైఎఫ్ఐ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్బాస్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో భాగంగా శనివారం మూడోరోజు రాజకీయ అర్థశాస్త్రం-ప్రాథమిక అవగాహన అంశంపై ఆయన క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా పెట్టుబడిదారి వ్యవస్థను కూల్చి.. సమ సమాజం సోషలిజంను నిర్మించిన యోధుడు లెనిన్ జయంతి నేడు అన్నారు. ఎస్ఎఫ్ఐ లక్ష్యాలలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఉన్నాయన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగం, పేదరికాన్ని పెంచి పోషిస్తున్నదన్నారు. పెట్టుబడి వ్యవస్థ ఉన్నంతకాలం సమాజంలో ఉన్న మానవులు దోపిడికి గురికాక తప్పదన్నారు. కాబట్టి ప్రజలను పెట్టుబడి వర్గాన్ని అంతం చేస్తే తప్ప ప్రజలకు న్యాయం జరగదన్నారు. ఇప్పటికే నిరుద్యోగం పెరగడంతో దేశంలో దొంగతనాలు దోపిడిలు మానభంగాలు రోజురోజుకు పెరుగుతున్నయన్నారు. ఇది ఆగాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి విముక్తి కల్పించాలని అన్నారు. బడా పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు నిరుద్యోగులు ఐక్యమై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ సహాయ కార్యదర్శి రాజేష్, మల్లేష్, దుర్గప్రసాద్, హరీష్ మైపల్, నితిన్, వంశీ, తదితరులు ఉన్నారు.

ముస్లింలకు ఫ్రూట్ సలాడ్ అందజేసిన కౌన్సిలర్



నవతెలంగాణ-జోగిపేట

అందోల్- జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులోని మదీనా మసీదు వద్ద అవార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం ముస్లింలకు ఫ్రూట్ సలాడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమత బేధాలు లేకుండా వార్డులోని ప్రజలందరూ ఒకటి అనే భావనతో ముందుకు వెళ్తున్నామన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, హరికృష్ణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు ప్రవీణ్, కాలనీవాసులు జబ్బర్, కాజా, జాఫర్, వసీం, ఆదిల్, రావుఫ్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎంపీ




నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండల పరిధిలోని పెద్దచీకోడ్ గ్రామంలో శ్రీపెద్దమ్మ దేవాలయ 4వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జరుగుతున్న ఉత్సవాలకు తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ బండ ప్రకాష్,ఎంపి ప్రభాకర్ రెడ్డిలను ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సంఘం ప్రభాకర్ శాలువాలు కప్పి సన్మానించారు. అంతకుముందు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. జడ్పిటిసి రవీందర్ రెడ్డి, సర్పంచ్ తౌడ శ్రీనివాస్, ముదిరాజ్ సంఘ నాయకులు దంబిగారి లక్ష్మీనారాయణ, బొందన్నగారి మల్లేశం, యాదగిరి, కెంపుల నర్సయ్య, బీఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ హార్డ్ వర్కర్ పండు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్



ఆదివారం 23 ఏప్రిల్ 2023

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో శీతల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్లో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక శాసనస భ్యులు మాధవనేని రఘునందన్‌రావు శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో బీజేపీ నాయకుడు సతీష్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబానికి ఎమ్మెల్యే రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సతీష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



బ్రాహ్మణ సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నార్సింగి

నేడు(ఆదివారం) పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంట్రల్ కాలనీ శ్రీ సాయిరాం ఫంక్షన్ ప్యాలెస్‌లో నిర్విహించనున్న బ్రహ్మణ గర్జన సమయాత్త సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాకుల శ్రీనివాస్ శర్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి ఉదయం 10 గంటలకు తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశానికి 33 జిల్లాల నుండి బ్రాహ్మణ సభ్యులందరూ పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి గాడిచర్ల నగరేశ్వర సిద్ధాంతి, కోశాధికారి సముద్రాల విజయ సారథి, గౌరవ సలహాదారు బోరుభట్ల హనుమంత చారి పాల్గొంటారన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.5000 సాయం

నవతెలంగాణ-రేగోడు

మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన నాయికోటి అంజద్ పాషాకు రెండు కిడ్నీలు దెబ్బతిని ఇటీవలే అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో అంజద్ పాషా వైద్య ఖర్చులకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎండి.సర్దార్ రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఫాజిల్ రూ.1000, ఎండి బాబా రూ.1000 అంజాద్ పాషాకు వైద్య ఖర్చుల కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మొయిజుద్దీన్, నాయకులు వీరారెడ్డి, భూమి రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీపీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం ఎంపీపీ కోరబోయిన మంజుల జన్మదిన వేడుకలు స్వగ్రామమైన ఎనగండ్ల గ్రామంలో కొల్చారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీపీ నివాసంలో కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కాశం శ్రీనివాస్, ఎండుగుల శేఖర్, పట్లోరి వెంకటేశం, మిద్దె లక్ష్మీనారాయణ, వడ్ల సంతోష్, యాదగిరి, మల్లేశం, నాగరాజు గౌడ్‌లు ఉన్నారు.



నేడే గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-జిన్నారం

గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష కోసం జిన్నారంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లు పూర్తయినట్టు ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పరీక్షా కేంద్రంలో ఐదో తరగతిలో ప్రవేశాలకు గాను 400 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఉదయం 11 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడిగా సత్యనారాయణ గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

టీడబ్ల్యూజేఎఫ్ మండల నూతన అడక్ కమిటీని జిల్లా అధ్యక్షుడు వికాస్ సమక్షంలో శనివారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ నూతన హడక్ కమిటీలో మండల గౌరవ అధ్యక్షుడిగా నరసింహగౌడ్, మండల అధ్యక్షుడిగా సత్తనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులుగా మైసయ్య, హరికెల శ్రీనివాసులు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ.. సుమారు 25 ఏండ్లుగా అందరం మండలంలో పలు దిన పత్రికల్లో సీనియర్ జర్నలిస్టులుగా పనిచేస్తూ టీయూడబ్ల్యూజేలో చురుకుగా పనిచేశామన్నారు. అయితే ఇటీవల కొంతకాలంగా జిల్లా కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై టీడబ్ల్యూజేఎఫ్‌లో చేరామన్నారు.



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి అప్పగింత

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ ద్వారా కనుక్కొని, బాధితునికి పోలీసులు తిరిగి అప్పగించిన సంఘటన సిద్దిపేట జిల్లా అక్బురుపేట భూంపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. అక్బురుపేట భూంపల్లి ఎస్ఐ వద్ద గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం... అక్బురుపేట మండలం నగరం గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి తన రియల్ మీ సి 32 మొబైల్ ఫోను గత సంవత్సరం డిసెంబర్ 20న పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో శనివారం ఉదయం ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అక్బురుపేట భూంపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గంగరాజు సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ బిక్యా నాయక్, రైటర్ హరికృష్ణ, కానిస్టేబుల్ వినిత తదితరులు ఉన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు



















నవతెలంగాణ-మెదక్‌టౌన్

మెదక్ పట్టణంలోని నవాబ్‌పేటలో ఈద్గా వద్ద శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్సీ షేర్ సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ చివరి రోజు కావడంతో ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష చేపట్టిన రంజాన్ మాసం నేటితో ముగిస్తుందన్నారు. పట్టణంలోని నవాబ్ పేటలో ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే నవాబ్‌పేట్ ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దల ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత నెల రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో నియామ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ మాసం నేటి చివరి రోజు ముగుస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో ఈద్గాలో ఏర్పాటు చేసిన రంజాన్ పండుగ వేడుకలో పాల్గొ న్నడం చాలా సంతోషంగా ఉందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి కొరకు మైనార్టీ స్కూల్స్, కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అల్లా దయతో మీరు కోరుకున్న విధంగా కోరికలు తీర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ముస్లిం సోదరి సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మెన్ మల్లికార్జున గౌడ్, కౌన్సిలర్లు సమియొద్దీన్, కృష్ణారెడ్డి, నర్స, లక్ష్మీనారాయణ గౌడ్, వసంత్ రాజ్, జయరాజ్, భీమరి కిషోర్ కుమార్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ పురం వెంకట నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెడిశెట్టి శంకర్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, ముత్యం గౌడ్, బొద్దుల కృష్ణ శివరామకృష్ణ, కొండా శ్రీనివాస్, జుబేర్ అహ్మద్, మహమ్మద్ ఉమర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

రేగోడ్ : మండల కేంద్రమైన రేగోడుతో పాటు పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎండి సర్దార్, కో ఆప్షన్ చోటు బాయ్, మాజీ కోఆప్షన్ మోయిజోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ఫాజిల్, జర్నలిస్టులు షాయద్ అలీ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్ : మండల కేంద్రమైన టేక్మాల్‌లో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించకుని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అలైబలై చేసుకున్నారు.

నిజాంపేట : నెల రోజుల పాటు కఠోర ఉపవాసల అనంతరం నిజాంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరిపారు. ముందుగా ఉదయం పెద్దల ఆశీ ర్వాదం పొందేందుకు కీర్తిశేషుల స్మశాన వాటికల వద్దకు వెళ్లి.. సమాధుల వద్ద పూలు వేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆత్మీయ ఆలింగణాలు, ఫోన్, సోషల్ మీడియా సందేశాలతో బంధు మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జనాబ్ అన్వర్ సాబ్ మాటాడుతూ.. ప్రతి ముస్లింలు ఉదయం 8 గంటల నుండి ఈద్గాల వద్దకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని, భక్తిశ్రద్ధలతో అల్లా కృపను పొందేందుకు ప్రత్యేక దువా ను ఆచరిస్తారన్నారు. అలాగే పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పండుగను జరుపుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తలహా , మహమ్మద్ అజ్గర్, అబ్దుల్ రబ్, ఇబ్రహీం, అబ్దుల్ అజీజ్, బాబు మియ, ఇమ్రాన్, మహమూద్, మైనుద్దీన్, ఇక్బాల్ నసిరుద్దీన్, గౌస్ పాషా , షాదుల్ ,సిద్దిక్ బుక్క పాషా పాల్గొన్నారు

నార్సింగి : నెల వంకను చూసి ఉపవాస దీక్షలు మొదలు పెట్టిన ముస్లిం సోదరులు.. నెల రోజుల కఠిన ఉపవాసం తర్వాత శనివారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ నెల రోజులు భక్తి భావంతో సూర్యోదయానికి ముందు నుండి సూర్యాస్తమయం అయ్యే దాకా మంచి నీళ్ళు కూడా తాగకుండా ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ సమయాల్లో దాన ధర్మాలు కూడా ఎక్కువగా చేస్తారు. జకాత్, ఫిత్రా (దానం) పేదలకు పంచి వాళ్ళ తోడ్పాటు అందిస్తారు. ఈ నెల రోజులూ పుణ్య కార్యాల్లో గడిపి అరబీ నెల షవ్వాల్ మొదటి రోజున భక్తి శ్రద్ధలతో ఈద్గాలలో ప్రత్యేక నమాజు చేసి.. ఆనందంతో గడుపుతారు. నార్సింగి మండలంలోని ప్రతీ గ్రామంలో ముస్లింలు ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో కూడా గ్రామ ఈద్గాలో నమాజు కోసం కమిటీ అధ్యక్షులు చాంద్ ఖురేషి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ ప్రవచిస్తూ ఇస్లాం మతం శాంతి మార్గాన్ని, సహోదర భావాన్ని, దాతృత్వాన్ని, పర మత సహనాన్ని, మంచిని బోధిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ మొహమ్మద్ ప్రవక్త ఆదేశాల మేరకు నడుచు కోవాలన్నారు.

చేగుంట : చేగుంట పట్టణ కేంద్రంలో ముస్లిం సోదరులు శుక్రవారం నెలవంక కనిపించడంతో శనివారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు చిన్న పెద్ద అందరు కలిసి ఈద్గాలో తమ మత గురువు చెప్పిన బోధనలు విని అనంతరం ప్రార్థనలు నిర్వహించారు. తదుపరి ఒకరినొకరు అ లై, బలై తీసుకున్నారు. గత 40 రోజులుగా రంజాన్ మాసం ఉపవాస దీక్షలు పూర్తి చేసుకున్నారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగను ఘనంగా చేపట్టారు.

ఎస్సీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్సీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, సీఎం కేసీఆర్ ఎస్సీ సంక్షేమం కోసం అనేక కొత్త కార్యక్రమాలు తెచ్చారని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో శనివారం సాయంత్రం జిల్లాలోని 300 మంది ఎస్సీ కులాల లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రి హరీశ్‌రావుతో కలిసి చెక్కులు, మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి కల్యాణ లక్ష్మీ పథకం ఎస్సీలతో ప్రారంభమైందని, దళిత బంధు పథకం రాకతో దేశమే ఆశ్చర్యపోతున్నదని అన్నారు. ఈ నెల 30న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అంబేద్కర్ సెక్రటేరియట్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధితో పాటు దళిత జాతి అభివృద్ధికి పాటు పడుతున్నారని పేర్కొన్నారు. మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమము టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రమైన సిద్దిపేట కోమటి చెరువు ఆవరణలో రూ.25 కోట్లతో నిర్మించనున్న శిల్పారామంకు రాష్ట్ర మంత్రులు



హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్‌లు శంకు స్థాపన చేశారు. మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ శిల్పా రామం కోసం భూమి ఇచ్చిన రాజిరెడ్డి, సత్యనారాయణ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు

- సంగారెడ్డి జిల్లాల్లో 8,85,929 మందికి కంటి పరీక్షలు పూర్తి
- కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంటి వెలుగు రెండో విడతలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 8,85,929 మందికి కంటి పరీక్షలు చేసినట్టు తెలిపారు.అందులో 4,11,317 మంది పురుషులకు, 4,74,499 మంది మహిళలకు,113 మంది ట్రాన్స్ జెండర్లకు కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. పురుషుల కన్నా మహిళలు చైతన్యవంతంగా అధిక సంఖ్యలో కంటి పరీక్షలు చేసుకోవడాన్ని కలెక్టర్ అభినందించారు. అంతేకాకుండా ఈ శిబిరాల్లో ఇప్పటి వరకు 69,144 మందికి రీడింగ్ కండ్లద్దాలు ఇచ్చారన్నారు. 58,109 మందికి ప్రిస్క్రైబ్డ్ అద్దాలు అవసరమని గుర్తించారని, ఇప్పటి వరకు 39,769 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 18,340 మందికి ప్రిస్క్రి బ్



అద్దాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. 7,58,670 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేనట్టు గుర్తించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 413 గ్రామ పంచాయతీల్లో, 144 మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు పరీక్షలు పూర్తయినట్లు పేర్కొన్నారు. 44 గ్రామ పంచా యతీల్లో, 16 మున్సిపల్ వార్డులలో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నట్టు తెలిపారు. కంటికి సంబంధించి ఏ సమస్యలున్నా నిర్లక్ష్యం చేయకుండా కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని 18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



నవతెలంగాణ-వెల్దుర్తి

జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు వికాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం15 మంది జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ.. తమ సంఘం ఏ పార్టీకి వారధి కాదన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాల్లో జర్నలిస్టు సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. మండలంలో ఉన్న అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్రూంలు ఇవ్వడం హర్షనీయమన్నారు. ఇంకా ఇండ్లు రాని జర్నలిస్టులకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఇండ్లు మంజూరు చేయిస్తామ న్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమకు సమాచా రం అందిస్తే స్పందిస్తామన్నారు. అనంతరం నూతన టీడబ్ల్యూజేఎఫ్ కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా నరసింహ గౌడ్, మండల అధ్యక్షుడిగా సిహెచ్ సత్యనారాయణ గౌడ్, ఉపా ధ్యక్షులుగా మైసయ్య, హరికెల శ్రీనివాసు, కార్య వర్గ సభ్యులుగా జగ్గ శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఎన్ శ్రీనివాస్ గౌడ్, మధు ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీని, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, నరేష్‌లను శాలువాలతో నూతన కమిటీ కార్యవర్గం సత్కరించారు.

సమస్యలు పరిష్కరించాలని సుతారెడ్డికి జేపీఎస్‌ల వినతి

నవతెలంగాణ-కౌడిపల్లి

తమ సర్వీసు రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మెన్ సునీత లక్ష్మారెడ్డికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. 2019లో నియామక పరీక్ష ద్వారా మూడు ఏండ్ల నిబంధన, రూ.15 వేల కన్సాలీడేటెడ్ పేతో విధుల్లోకి తీసుకున్న ప్రభుత్వం.. 2022లో మరొక సంవత్సరం అదనంగా పెంచుతూ జీవో నెంబర్ 26 జారీ చేసిందన్నారు. ప్రస్తుతం ఏప్రిల్ 11తో ఆ గడువు కూడా ముగిసిపోయిందని.. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి క్రమబద్ధీకరణ పై ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఆందోళనలో ఉన్నారన్నారు. కనీసం సునీతారెడ్డితో ఆ సమస్య తీరుతుందన్న ఆశతో వినతి పత్రం అందజేశామన్నారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించి.. తమ సమస్య ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని.. కచ్చితంగా



న్యాయం చేస్తారని తెలిపింది. ఫైనాన్స్ మినిస్టర్‌తో, పంచాయతీరాజ్ మినిస్టర్‌తో ఈ విషయం గురించి ప్రత్యేకంగా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు నాగరాజు నరేష్, గోలియా, ప్రవీణ్. చంద్రశే ఖర్, సౌజన్య శైలజ, వీణ, కవిత, వేర్వేరు మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

గుడ్ షెఫర్డ్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



నవతెలంగాణ - నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గుడ్ షెఫర్డ్ హైస్కూల్‌లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఆధ్వర్యంలో పాఠశాల బృందం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పాఠశాలలో చదువు తున్న ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యనభ్యసించిన విద్యార్థులకు సన్మానం చేయడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ రాజు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు 10 ఏండ్లుగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాతో సన్మానించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు వేడుకల్లో విద్యార్థులు నృత్యాలు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ.. అతి తక్కువ ఫీజులతో మంచి వాతావరణాన్ని కల్పిస్తూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఇక్కడ విద్య బోధనా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వామి, సంపత్, రవి యాదవ్, రమేష్, కవిత, స్రవంతి, మనిలా తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీఆర్టీయూ రాష్ట్ర ఇంచార్జ్ ఎల్ రూప్ సింగ్ పిలుపునిచ్చారు. శనివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మిక సంఘ నాయకులు, మహిళలతో మేడే వేడుకలపై రూప్ సింగ్ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు పీఎం నరేంద్ర మోడీ బిజెపి పాలనలో 137 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం ఎదుర్కొన్న సమస్యలు తిరిగి తీసుకువచ్చే కుట్రలు చేస్తున్నారన్నారు. అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి సాధించుకున్న 48 కార్మిక చట్టాలను పార్లమెంట్ లో ఒకే కుదుపుతో నాలుగు లేబర్ కోడ్ లకు కుదించే విధంగా బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటపరం చేస్తూ ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను పూర్తిగా తుడిచి వేయాలనే కుట్రతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందన్నారు. 137 వ కార్మిక దినోత్సవం సందర్భంగా యావత్ కార్మిక వర్గంతో కలిసి బిజెపి కో హటావో భారత్ కో బచావో అనే దృఢ సంకల్పంతో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that **GOGIKAR SUNITHA W/O. GOGIKAR BALAJI,** aged about 31 years, Occ: House Wife, R/o. H.No.2-5-55/47D, Plot No.46, Bharath Nagar Colony, Cherlapally, Ghatkcsar, Ranga Reddy District., has approached the Shriram Finance Ltd., Ameerpet Branch. Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall he sanctioned GOGIKAR SUNITHA W/O. GOGIKAR BALAJI, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Open Residential Plot bearing No.274, in Sy.No.39, admeasuring area 133.33 Sq.Yds., Situated at Moon Light Colony, Hoti "K" Village & Gram Panchayat, tinder Revenue Tahsil Zaheerabad, Mcdak District, and bounded by: **NORTH** : Open Plot NO.275. **SOUTH** : Open Plot No.273. **EAST** : Open Plot No.329. **WEST** : 30' Wide Road.


R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of
SHRIRAM Finance Ltd.
5-3-29. Near Ramalayam Temple, Kukatpally. Hyderabad - 72.
Cell..9391093566.8519985749 Email Id: Venkatoshwarraoadv@gmall.com

4

నవతెలంగాణ

సిద్దిపేట

ఆదివారం 23 ఏప్రిల్ 2023



మానసిక గాథకు.. మనోధైర్యం

- సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధికి వైద్య సేవలు
- మంత్రి హరీశ్‌రావు కృషితో 4 బెడ్స్‌తో కీమో థెరపీ డే కేర్ సెంటర్
- నేడు ప్రారంభించనున్న మంత్రి

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు బలోపేతం దిశగా అడుగులు వేస్తూ మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు. క్యాన్సర్ మాట వింటేనే గుండె పగిలి పోయే బాధ. మంత్రి ఏ సమావేశానికి వెళ్లినా.. చెప్పే మాట 'ప్లాస్టిక్ వాడకండి, క్యాన్సర్ లాంటి ప్రాణాంతకర వ్యాధులకు కారణం కాకండి'.. ఎవరైనా చనిపోతే పరామర్శకు వెళితే పది మందిలో 8 మంది క్యాన్సర్ తో చనిపోయారనే విన్న మాట.. క్యాన్సర్ వ్యాధి.. బాధ.. వ్యథ ప్రత్యక్షంగా తన కుటుంబంలో చూస్తున్న సందర్భంలో మంత్రి హరీశ్‌రావును కలిచి వేసిన నేపథ్యంలో సిద్దిపేట ప్రజలు ఈ బాధలు పడొద్దు.. క్యాన్సర్ రావడం ఒక బాధ అయితే... హైదరాబాద్ వెళ్లి చికిత్స చేయించుకోవడం ఇంకో బాధ అని, సిద్దిపేటలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో కీమోథెరపీ డే కేర్ సెంటర్ ఏర్పాటు కానుంది. నాలుగు బెడ్స్‌తో ఈ నెల 23న అందుబాటులోకి రానున్న కీమోథెరపీ సెంటర్‌ను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. హైదరాబాద్ , వరంగల్ ఇతర ప్రాంతాలకు క్యాన్సర్ బాధితులు ప్రయివేటు ఆసుపత్రిలకు వెళ్లకుండా సిద్దిపేట లోనే క్యాన్సర్ చికిత్స అందించాలనే సంకల్పంతో మంత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం ఎన్‌జి, నిమ్స్‌లో ఉండే ప్రత్యేక వైద్య బృందంతో నాలుగు బెడ్స్‌తో అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటికే అన్ని సౌకర్యాలతో సిద్ధం అయింది.. ఈ కీమోథెరపీ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య సేవలు అందుతాయి. క్యాన్సర్ వ్యాధి బారిన పడిన వారు మొదట, రెండవ సారి నిమ్స్ లో, ఎం ఎన్ జి లో కీమోథెరపీ చేపించుకొని మూడవ సారి నుండి మన సిద్దిపేట లో కీమోథెరపీ కి చికిత్స చేపించుకొనే అవకాశం ఉంటుంది. అన్ని సౌకర్యాలతో సిద్దిపేట ఆసుపత్రిలో సిద్ధం అయింది.



వచ్చే రెండు, మూడు రోజుల్లో మంత్రి హరీశ్‌రావు కీమోథెరపీ డే కేర్ సెంటర్ ను ప్రారంభిస్తారు.

అన్నీ ఉచితమే..

సిద్దిపేట మెడికల్ కళాశాల జనరల్ ఆస్పత్రిలో చిన్న వైద్యం నుండి పెద్ద వైద్యం దాకా అన్ని రకాల చికిత్సలు ఉచితంగానే అందుబాటులోకి వచ్చాయి. క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధుల చికిత్సలకు మన పెద్దాస్పత్రి చిరునామాగా మారింది. కార్పొరేట్ ఆస్పత్రులు, రీజనల్ ఆస్పత్రులకే పరిమితమైన క్యాన్సర్ కీమోథెరపి సేవలు ఇప్పుడు సిద్దిపేట ఆస్పత్రిలో కూడా ప్రారంభం కానున్నాయి. ప్రయివేట్ ఆస్పత్రుల్లో ఒక్కసారి కీమోథెరపి చేయించాలంటే రూ. 10 వేల నుండి రూ.20 వేల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. వీటికి తోడు క్యాన్సర్ బాధితులు హైదరాబాద్ లో ఉండడానికి వసతి, భోజనం, రవాణా ఖర్చులు అదనం. కానీ సిద్దిపేట ఆస్పత్రిలో పూర్తిగా కీమోథెరపి వైద్య సేవలు ఉచితంగా చేయనున్నారు. స్థానికంగానే కీమోథెరపి ఉండడంతో బాధితులకు ఎలాంటి అదనపు ఖర్చులు ఉండబోవు. ఇలాంటి ఆర్థిక బాధలు, ఇబ్బందులను తొలగించడానికే మంత్రి ఈ మనోధైర్యమైన నిర్ణయాన్ని ఆచరణలోకి తెస్తున్నారు.

మనసును కదిలించే సందర్భాలు ఎన్నో..



ఎవరైనా చనిపోతే నేను పరామర్శకు వెళితే ఎలా చనిపోయారని తెల్సు కుంటే 10 మందిలో 8 మంది క్యాన్సర్ తో అని.. దగ్గరి వాళ్ల ఒక్కోసారి అనారోగ్యంతో ఉన్నాడని తెల్సి వెళితే క్యాన్సర్ అని విన్న సందర్భాలు ఎన్నో.. నా కుటుంబంలో కూడా ప్రత్యక్షంగా చూస్తున్న. ఆ బాధ మానసికంగా పడే గాథ చెప్పరానిది. ఇలాంటి ఎన్నో సంఘటనలు నా మనసును కదిలించింది. వచ్చిన వారు హైదరాబాద్‌కు వెళ్లి వ్యయ ప్రయాసలకు లోనుకాకుండా, సిద్దిపేట ప్రజలకు వ్యాధి బాధ... ఆర్థిక బాధ తీరేలా సిద్దిపేట లోనే మన ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధి చికిత్స అందుబాటులోకి తెచ్చాం. ప్రజలకు ఇలాంటి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయడం వైద్య శాఖ మంత్రిగా నాకు ఎంతో సంతృప్తి ఇచ్చింది.

- మంత్రి హరీశ్‌రావు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల



మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆకు నూరి నర్సింలు(హెూటల్) కుటుంబానికి శని వారం అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడ తల అమరేందర్ రెడ్డి ఫోన్ చేసి పరామర్శిం చారు. ఈ సందర్భంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఉప్పరి కనకయ్య, రేపాక పెద్ద నరసింహులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ



















నవ తెలంగాణ - సిద్దిపేట

కులమతాలకతీతంగా రాష్ట్రంలోని ప్రజలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టణంలో ఈద్గా వద్ద రంజాన్ పండుగ వేడుకల్లో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పాల్గొని ముస్లింతో అలై బలై తీసుకుని, రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ కు మంత్రి హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ జరుపుకుంటున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో 9 ఎండ్లలో అందరూ అన్నదమ్ముల వలె పండుగలు జరుపుకుం టున్నారనీ, కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ బాబుమీయా అన్నారు. శనివారం మండలంలోని ప్రధాన మజీదిలో ఏర్పాటు చేసిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనకు బాబుమీయా హాజరయ్యారు. గ్రామాల్లోని ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

నవతెలంగాణ- గజ్వేల్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం రంజాన్ పండుగ ను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మదిన ప్రార్థన మందిరం వద్ద ఉదయమే నూతన దుస్తులు ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా అక్కడి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రార్థన మందిరం వరకు వెళ్లి ముస్లిం సోదరులకు, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి. తదితరులు ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు.

నవ తెలంగాణ-మద్దూరు: రంజాన్ పండుగ సందర్భంగా మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో ముస్లింలు ఈద్గల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు

నవతెలంగాణ-చేర్యాల: రంజాన్ పండుగ సందర్భంగా శనివారం చేర్యాల పట్టణ కేంద్రం తోపాటు మండలంలోని పలు గ్రామాలలో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని ఈద్గా వద్ద మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ముస్లింల ప్రార్థనల నిమిత్తం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈద్గా వద్దకు మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు, కౌన్సిలర్లు చేరుకుని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలైబలై చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు, నంగునూరు మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, మండల కో అప్షన్ సభ్యులు రహీం పాషా,మాజి ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి,నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్,మాజి సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, నాయకులు చెలికాని మల్లేశం,ఉల్లి మల్లయ్య, ఇమ్రాన్,జహీర్ తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నవ తెలంగాణ- దౌల్తాబాద్: రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్‌తో పాటు మండల వ్యాప్తంగా శనివారం ముస్లింలు ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీమొదిన్ భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 40 రోజులుగా కటోర దీక్షతో ఉపవాసాలు ఉండి అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. అదే మాదిరిగా ముస్లిం గురువు మాట్లాడుతూ ఖురాన్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ముస్లిం పెద్దలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: మైనార్టీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ కృషి చేస్తుందని, కులమతాలకతీతంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రార్థనల్లో భాగంగా ముస్లిం సోదరులకు ఎంపీ ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.దుబ్బాక మండల జామ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, బైతుల్ మాల్ ట్రస్ట్ అధ్యక్షుడు చాంద్ మియా,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డ్ లో స్థానిక కౌన్సిలర్ శహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డ్ ప్రజలకు పుర ప్రముఖులకు విందు ఏర్పాటు చేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ శహనాజ్ సమీర్ మాట్లాడుతూ ముందుగా రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలిపి అల్లా ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని సర్వమానవ సమానత్వం సౌభ్రాతృత్వం ప్రేమ అనురాగాలు మేళవింపు రంజాన్ పండుగ అని ఆత్మీయ విందు కు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, శీర్ల శ్యామల మల్లేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, బి ఆర్ ఎస్ యూత్ వింగ్ నాయకుడు కన్న యాదవ్,13 వ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు,యువకులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండల వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చుకున్నారు. అందరు కలిసి మసీదులకు వెళ్లి సామూహిక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ ముస్లింలు తేడా లేకుండా వ్యక్తిగతంగా, సామాజిక మాధ్యమాల్లో శుభాకాంక్షలు తెలుపుకుంటూ దేశ లౌకికత్వం చాటుకున్నారు.

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణంలోని ముస్లిం కుటుంబాలను శనివారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న సందర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింలకు అండగా ఉండేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు.

నవ తెలంగాణ రాయపోల్ : రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ముస్లింలు అంగరంగ వైభవంగా రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. ముస్లింలు మజీద్‌లు, ఈద్గా మైదానంలో ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాయపోల్ మండలంలోని మంతూరు, రాంసాగర్, సయ్యద్ నగర్, రాయపోల్ తదితర గ్రామాల్లో రంజాన్ పండుగను సంబరంగా నిర్వహించారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-మర్కుక్: మండలలోని పలు గ్రామాలలో ముస్లింలు సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే నూతన వస్త్రాలను దరించి ఈద్ దర్గాల వద్దకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ,ఒక్కరి నొక్కరూ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ముస్లిం సోదరులు హౌస్ ఖాన్,జహంగీర్, కాసీం, అప్సర్, బాబా, అన్వార్, దస్తగిరి, అఫ్జల్, మొహమ్మద్,గౌస్, తదితరులు పాల్గొన్నారు.











మే 1 నుంచి 31 వరకు సమ్మర్ కబడ్డీ కోచింగ్ క్యాంపు

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ కబడ్డీ క్లబ్, మై డీసీప్లిన్ కబడ్డీ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31వ తేదీ వరకు సమ్మర్ కబడ్డీ కోచింగ్ క్యాంపు నిర్వహించనున్నట్లు నిర్వాహకు లు శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల లోపు బాలురు, బాలికల వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఆడేందుకు క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణ ముట్రాజ్ పల్లి రోడ్, పోలీస్ స్టేషన్ ఎదురుగా, గజ్వేల్ టౌన్ హాల్ ఫంక్షన్ హాల్ లో సోమవారం 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నెల రోజుల శిక్షణ క్యాంపు కొనసాగుతుందన్నారు. ఇప్పటి వరకు శిక్షణ పట్టణ చుట్టు పక్కల గల పరిసర ప్రాంతాల కబడ్డీ క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. 8555864401, 8885728286, 97014 12117 సంప్రదించాలని కోరారు.

నేడు గోదా రంగనాయక స్వామి కల్యాణం

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ లో గల రంగనాయక స్వామి ఆలయంలో గోదారంగనాథుల స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించిన ఉన్నట్లు ఆలయ చైర్మన్ తుప్పతి బిక్షపతి , ఆలయ నిర్వహకులు తెలిపారు. కల్యాణ మహెూత్సవానికి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి రానున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, భక్తులు, హజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు ఆలయ చైర్మన్ తుప్పతి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి రాజన్న గారి సుధాకర్ రెడ్డి, కోశాధికారి మొర్సు కరుణాకర్ రెడ్డి,శివలింగం,రాంరెడ్డి,సుర్వీ బాలనర్సయ్య,మహేశ్ రెడ్డి,మొర్సు భాస్కర్ రెడ్డి,గుండా శ్రీనివాస్ గుప్త, లక్ష్మారెడ్డి, టి.రమేష్ గుప్త, కుమార్ గుప్త,సుధాకర్ రెడ్డి,మోహన్ రెడ్డి, పుట్ట రవి,హరి శంకర్,ఎగొండ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

గుండెపోటుతో మృతి చెందిన బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం చేసిన బి ఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు నర్ర రాజేందర్ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. దొమ్మాట గ్రామానికి చెందిన కొమ్ము నర్సింలు మరణించడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సల్ల స్వామి, బాలు గారి కృష్ణ,నవీన్, యాదగిరి, పర్శ రాములు, అంజి, సురేష్, బాలయ్య శ్రీకాంత్, నర్సింలు, రాజు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల్లో ధాన్యం.. కొనుగోళ్లు శూన్యం

- ఎండను సైతం లెక్కచేయని రైతన్నలు
- కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యంరాశులు
- ధాన్యం కొనుగోళ్ల కోసం రైతుల ఎదురుచూపులు
- కేంద్రాలకు ఇంకా చేరని గన్నీ బ్యాగులు

ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేసి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతకు అడగడుగునా అవస్థలు తప్పడం లేదు. దుక్కి దున్నినాటింది మొదలుకొని పంట చేతికొచ్చే వరకు ప్రతి నిత్యం రైతులు అందోళన చెందుతూనే ఉన్నారు. ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని చేతికివచ్చిన పంటను ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు విక్రయించుకుందామనే సమయానికి అధికారులు సరైన ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామని.. రైతు సంక్షేమమే ధ్యేయమని ప్రగల్భాలు పలకడమేగానీ సమస్యలను పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

కొద్ది రోజులుగా వరి కోతల్లో నిమగ్నమైన రైతులు.. కోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు నిల్వ ఉన్నప్పటికీ అధికారులు కొనుగోలు చేసేందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఫలితంగా వరిధాన్యం రాశులు కుప్పలుకుప్పలుగా పెరుకుపోయి దర్శనమిస్తున్నాయి. కేంద్రాల వద్ద ధాన్యం రాశులు పోసిన రైతులు కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. కేంద్రంలో స్థలం దొరుకుతే ధాన్యాన్ని తరలించుకుందామని పడిగాపులు కాస్తున్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు మండలంలో ఎక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం శోచనీయం. ధాన్యాన్ని రైతులు ఎండను లెక్కచేయకుండా గత పది రోజులుగా ఆరబెట్టుకుంటూ రాశులుగా పోయడం తలకు మించిన భారంగా మారింది. మండలంలో సుమారు 12 వేల ఎకరాల్లో వరి సాగు చేయడంతో రైతులు వరి కోతల్లో నిమగ్నమై ఉన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారని ఎదురు చూస్తున్న రైతులకు నిరాశే మిగులుతోంది.

కొనుగోలు కేంద్రాలను వేంటనే ప్రారంభించాలి

పది రోజుల క్రితమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ అధికారులు అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నేటికీ గన్నీ సంచులు సరఫరా కాలేదు. ఇటీవల మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో జిల్లా మార్కెటింగ్ డీపీఎం కరుణాకర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులు చేరకపోవడంతో కొనుగోలు కేంద్రాల పట్ల రైతుల్లో నిరాశ నెలకొంది. మండే ఎండలో ధాన్యం రాశులను ఆరబోయడం తర్వాత రాశులుగా పోయడం భారంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే ప్రారంభించాకే..



ఏడు ఎకరాల్లో వరి సాగు చేశాను. వాన మబ్బులు చూసి మూడు ఎకరాల్లో వరికోతలు చేపట్టిన. బెజ్జంకి మార్కెట్ యార్డ్ యందున్న కొనుగోలు కేంద్రానికి తరలించాను. వరిధాన్యం రాశులు పోసుకుందామంటే కొనుగోలు కేంద్రంలో జాగ లేదంటున్నారు. ఇంకా నాలుగెకరాల వరిపంట చేల్లోనే ఉంది. ఎమ్మెల్యే వచ్చి ప్రారంభించాకే వడ్లు కొనుగోళ్లు చేస్తామని అధికారులు అంటున్నారు. త్వరగా కొనుగోలు ప్రారంభిస్తే మంచిది.

- లోనే లక్ష్మి, పాపన్నపల్లి


వారం రోజుల్లో కొనుగోలు

మండలంలోని 11 గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నం. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పని చేసే నిర్వాహకులకు శిక్షణ పూర్తి చేసి సర్వం సిద్ధం చేశాం. కొనుగోలు కేంద్రాలకు కాంటాలు, మ్యాచర్ మిషన్లు, వేయింగ్ మిషన్లను అందించాం. గన్నీ సంచులు సరపరా అయ్యాక కేంద్రాలు ప్రారంభమవుతాయి. రైతులు ఆందోళన చెందొద్దు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం. **- నర్సయ్య, ఐకేపీ ఏపీఎం బెజ్జంకి**

అటవీ కళాశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం

నవ తెలంగాణ ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండలం కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్.సి.ఆర్.ఐ)లో శనివారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.ఎస్. శ్రీనిధి ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల ఆవరణలో పక్షులకు నీటి తొట్లను ఏర్పాటు చేశారు. వ్యర్థాల నిర్వహణలో 4ఆర్ "రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్-రికవరీ" ఫార్ములా ఆవశ్యకతను తెలియజేసేలా, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి వాడేసిన చెత్త కాగితాలు, పాత న్యూస్ పేపర్లతో పెన్నులను తయారు చేసి విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ఎస్. శ్రీనిధి మాట్లాడుతూ రోజురోజుకు మానవ కార్యకలాపాల వల్ల పర్యావరణం కాలుష్యం



అవుతుందన్నారు. ప్రణాళికాబద్ధంగా లేని పారిశ్రామీకరణ, నగరీకరణ వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం బారిన పడుతోందన్నారు. జీవ వైవిధ్యం అంతరించిపోతుందన్నారు. కర్బన ఉద్గారాలు పెరిగిపోవడం వల్ల గ్లోబల్ వార్మింగ్ అవుతుందన్నారు. భూతాపం పెరిగిపోతుందన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మున్ముందు ధరిత్రి నిప్పుల కుంపటిగా మారే ప్రమాదం ఉందన్నారు. మానవ మనుగడ సజావుగా సాగాలంటే ధరిత్రిని కాపాడుకోవడం ఒకటే మార్గం అన్నారు. ప్రజలు కర్బన ఉద్గారాల విడుదలను, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ప్రతి ఒక్క పౌరుడు విధిగా పాటించి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని అన్నారు.

ప్రైవేటు , కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట పట్టణ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో లక్షలలో ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వకుండా, విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు పెట్టేటువంటి బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా దీన్ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేట్ స్కూళ్లకు పర్మిషన్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా పెరిక అంజి, పెరిక చక్రి, ఉపాధ్యక్షులుగా రోహిత్, బత్తుల అభి, సహకార కార్యదర్శులుగా గణేష్ , ధనుష్, కమిటీ సభ్యులుగా గణేష్, అక్షయ్, రాజు, నవీన్, అభిరాంలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, రవి పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో సీసీరోడ్డు

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ప ట్టణంలోని తెలంగాణ కాంప్లెక్స్, డిపో వెనుక కాలనీలో టీయూ ఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ. 20 లక్షలతో సీసీరోడ్డు పనులను హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న శనివారం ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి ,కౌన్సిలర్లు చిత్తారి పద్మ, కోమటి స్వర్ణలత ,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, చిత్తారి రవీందర్, కోమటి సత్యనా రాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-సిద్దిపేట

చందా అంజయ్య సహకారంతో శుభోదయం విద్యాలయం ఎదురుగా చలివేంద్రాన్ని, బెజగం ప్రశాంత్ కుమారుడు లిఖిత్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదాన చేసినట్లు వాసవీ క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పి ఆర్ ఓ అయిత శంకర్, కొండూరు సతీష్, చందా అంజయ్య పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామానికి చెందిన నారోజు వైకుంఠాచారి ఇటీవల మృతి చెందగా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందించగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ చేతులమీదుగా ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ సర్పంచ్ ఎల్లబోయిన మల్లేశం, తూటి బాపురెడ్డి, భీంరెడ్డి రాజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అన్నబోయిన బిక్షపతి, ముడికె రాజు, భగవాన్‌రెడ్డి, ఎల్లబోయిన వెంకటేష్, వజ్జపల్లి శ్రీనివాస్, ఎల్లబోయిన ఎల్లయ్య జేరిపోతుల మల్లేశం, రేవోజు రవీందర్, మల్లారెడ్డి, వీరయ్య, రవి, కనకయ్య, లచ్చయ్య, వల్లపురెడ్డి చంద్రారెడ్డి, మల్లేశం, సంపత్, ముడికె మహేందర్, శ్రీధర్, బాలయ్య, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



పాతూరులో చలివేంద్రాన్ని ప్రారంభించిన అంక్షారెడ్డి

నవతెలంగాణ-మర్కుక్


వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి అన్నారు. శనివారం ఆమె మండలంలోని పాతూరు గ్రామంలో పాములపర్తి సర్పంచ్ తిర్మల్ రెడ్డితో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు చలివేంద్రాన్ని స ద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, పాతూరు సర్పంచ్ ఉప్పరి ఆరుణ నర్సింలు, పాతూరు ఉపసర్పంచ్ దేగల పద్మ, నాయకులు సిద్దమోల నర్సింలు, గుర్రాల నర్సింలు, కనకయ్య, బోయిని నర్సిలు, రాజు, యాదయ్య, నర్సింలు, క్రాంతికుమార్, బోయిని లక్ష్మణ్, దేగల స్వామి, కిషన్, ఆంజనేయులు, మల్లేష్, మధు, జి నర్సింలు, ఎం. చంద్రం, వేణు, దేగల కనకయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

అభ్యర్థుల వేటలో టీడీపీ నాయకత్వం

- **గత నాయకులకు టచ్‌లోకి..**
- **జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయ ఏర్పాటు కోసం ప్రయత్నం**

నవతెలంగాణ-సిద్దిపేట

వచ్చే సార్వత్రిక అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి నియోజకవర్గం నుంచి టీడీపీ నుంచి అభ్యర్థులను బరిలోదించడానికి టీడీపీ రాష్ట్ర నాయకత్వం వేట మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. సిద్దిపేట జిల్లాలో ప్రస్తుతం దుబ్బాక నియోజకవర్గం మినహా ఇతర నియోజకవర్గాలలో టీడీపీ కార్యకలాపాలు పూర్తిగా కను మరుగయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్దిపేట జిల్లాలో టీడీపీలో ఉన్న నాయకులందరినీ టీఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకోవడంతో దాదాపుగా దుబ్బాక నియోజకవర్గం తప్ప టీడీపీ నాయకులు జిల్లాలో



కనిపించరు. ఇలాంటి సమయంలో జిల్లాలో తిరిగి టీడీపీ నుండి అభ్యర్థులను బరిలో నిలపడం కోసం ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం గత నాయకులను పార్టీలోకి ఆహ్వానించడానికి టచ్ లోకి వస్తున్నట్లు సమాచారం. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామనే నినాదంతో ఎన్‌టీఆర్ టీడీపీని 1983లో స్థాపించారు. అప్పటినుండి సిద్దిపేటలో ప్రస్తుత సీఎం కేసీఆర్ టిడిపి కి ఒక వైభవాన్ని తీసుకువ చ్చారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. అప్పటినుండి జిల్లాలో నియోజకవర్గాలలో, జిల్లా కేంద్రంలో టిడిపి పార్టీకి నాయకులు ,కార్యకర్తలు లేకుండా పోయారు. తిరిగి టిడిపి పార్టీని జిల్లాలో ఉనికిలోకి తీసుకురావడం కోసం రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయ స్థాపనకు ప్రయత్నాలు..

సిద్దిపేట జిల్లా కేంద్రంలో టీడీపీ జిల్లా కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి, రాష్ట్ర నాయకత్వం గతలో పార్టీలో క్రియాశీలక పాత్ర వహించిన నాయకులందరికీ ఫోన్లు చేసి, తిరిగి పార్టీలో చేరాలని ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా అధ్యక్షునికి ఒక ఇన్నోవా కారును ఇస్తామని చెబుతున్నట్లు సమాచారం. ఎవరు తిరిగి టీడీపీలోకి వెళ్తారో, ఆ పార్టీ నుంచి ఎవరు బరిలో నిలుస్తారో వేచి చూడాల్సిందే.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



నవతెలంగాణ -పాపన్నపేట

అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి నీట మునిగి మృతి చెందిన సంఘటన మండలంలోని అర్కెల గ్రామ శివారులో చెరువు వద్ద శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయకుమార్ కథనం ప్రకారం... రాజ్యతండా గ్రామ పంచాయితీ పరిధిలోని దూప్యా తండాకు చెందిన ధరావత్ రవి (28) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత కొన్నేళ్ల నుండి మద్యానికి బానిసగా మారాడు. శుక్రవారం బాగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. దీంతో ప్రతి రోజూ ఇలా తాగి వస్తే అని భార్య లలిత అతన్ని తిట్టింది. అనంతరం భోజనం చేసిన తరువాత బయటకు వెళ్లి వస్తా అని చెప్పి ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా తిరిగి రాలేదు. దీంతో భార్య చుట్టూ పక్కల వెతికింది. శనివారం ఉదయం అర్కెల గ్రామ శివారులోని చెరువు తూము వద్ద రవి బైక్, చెప్పులు ఉన్నాయని అటుగా వెళ్లిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్ళి గాలించగా నీటిలో తేలియాడుతున్న రవి మృతదేహం కనిపించింది. స్థానికులు సాయంతో మృతదేహాన్ని వెలికి తీసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. తన భర్త మృతి పట్ల అనుమానం ఉందని భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయకుమార్ తెలిపారు.



పెద్ద పండుగ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన కురుమ కుల దైవమైన బీరప్ప దేవస్థానం పెద్ద పండుగను నిర్వహించడానికి కులసంఘం నిర్ణయించారు. శనివారం అందుకు సంబంధించిన కరపత్రాన్ని స్థానిక సర్పంచ్ మరియు సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచ్చ నరేష్‌కు అందించారు. వెంట నే ఆయన రూ.71,116 విరాళం అందజేశారు. ఆర్థిక సహాయం అందిస్తున్న సర్పంచ్‌కు కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. చాట్లపల్లి కురుమ సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.

పేదరికంలో ఉన్న అమ్మాయికి లక్ష్మీ ఫౌండేషన్ సాయం

నవతెలంగాణ-గజ్వేల్

పేదరికంలో ఉన్న వారిని ఆదుకుంటామని లక్ష్మీ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య అన్నారు. శనివారం ప్రజ్ఞాపూర్ గ్రామంలో దివంగత నాగులు మల్లవ్వ కూతురు నాగరాణి వివాహమునకు లక్ష్మీ ఫౌండేషన్ సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురించి గురించి 8000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పేదవారిని ఆదుకునేందుకే లక్ష్మీ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పేదలకు అందుబాటులో నుండి తగిన సాయం అందిస్తున్నామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మూడవ వార్డు అధ్యక్షుడు శ్రీరామ్. మల్లేశం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు. కదుల ఎల్లేశం టౌన్ సోషల్ మీడియా టౌన్ ప్రధాన కార్యదర్శి గుండు. మల్లేశం గుజ్జేటి. రాజు ఆర్.ఎం.పి, ముదిరాజ్ సంఘం ప్రజ్ఞాపూర్ ఉపాధ్యక్షుడు. కదుల్ల. దేవేందర్ సంఘం చంద్రశేఖర్, బండ్ల. బాలచందర్ మొదలగువారు పాల్గొన్నారు.




మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మామిడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని దుబ్బాక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక నియోజకవర్గంలోని తొగుట మండల్ కాన్గల్ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు మరుపల్లి శ్రీనివాస్‌గౌడ్ ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన విషయం తెల్సిందే. ఈ విషయం తెలుసుకున్న ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని మామిడి మోహన్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా వారి కుటుంబాన్ని సోలిపేట సుజాత రామలింగారెడ్డి పరామర్శించారు. ఆర్థిక సహాయం అందించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ ప్రేమ ల చంద్రారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కనకయ్య, నాగిరెడ్డి, కనకయ్య, హనుమంత్ రెడ్డి, లక్ష్మీనారా యణ, చంద్రారెడ్డి ,యాదగిరి, రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, సింగర బోయిన స్వామి, బానం నరసింహారెడ్డి, యూత్ నాయకులు మురళి, ప్రశాంత్ కుమార్ ఉన్నారు.

బయట తింటున్నారా జాగ్రత్త !



- **బాత్రూంలో బియ్యం కడుగుతున్న రెస్టారెంట్ సిబ్బంది**
- **ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు లేకనే ఇలా..**

నవతెలంగాణ - సిద్దిపేట

కుటుంబ సభ్యులతోగానీ, స్నేహితులతోగానీ బయట రెస్టారెంట్లలో, హోటలలో తింటున్నారా జాగ్రత్త అని చెప్పకనే చెబుతున్నారు హోటల్ సిబ్బంది. సిద్దిపేట పట్టణంలోని సోనీ రెస్టారెంట్లో బాత్రూంలో బియ్యం కడుగుతున్నారు, అక్కడికి తినడానికి వెళ్లిన ఓ వినియోగదారుడు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అసలు విషయం బయటపడ్డది. ఇదే విషయాన్ని హోటల్ యాజమాన్యాన్ని బాధితుడు అడగగా, మోటార్ చెడిపో యిందని, దాని మూలంగానే బాత్రూంలో బియ్యం కడుగు తున్నట్లు మాటలు వీడియోలో స్పష్టంగా వినపడు తున్నాయి. హోటల్‌లో తినే ముందు జాగ్రత్తగా ఉండాలని హోటల్ సిబ్బంది చెప్పకనే చెబుతున్నారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయక పోవడం మూలంగానే హోటల్ యజమానులు ఇలా బరితెగిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు విధిగా హోటల్ లను తనిఖీ చేయాలని, పరి శుభ్రం పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉపాధి కూలీలకు ఒకే పూట పనులు కల్పించాలి

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవ తెలంగాణ- గజ్వేల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఒకేపూట పనులు కల్పించి, కూలీలకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు నీడలేక, నీరులేక అవస్థలు పడుకుంటూ పనికి పోతే వడిదెబ్బ తగులుతున్నా కూలీలకు సరైన సౌకర్యలు అందించడంలో అధికారులు విపలమవుతున్నారని తెలిపారు. ఓవైపు పనిముట్లు లేక, పని ముట్లకు పదునులేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కూలీలకు ఆరు నెలల డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో కూలీలతో కలిసి పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మర్కుక్

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన రాజమైన నగమల్లుకు రూ.57 వేల సీఎం సహానిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, ఉపసర్పంచ్ పత్తి అంజనేయులు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు బి.మహేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, సత్తయ్య, నర్సయ్య తదితరులున్నారు.

మంత్రి హరీశ్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ - చిన్నకోడూరు

చిన్నకోడూరు మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన చెవుల సురేష్ గౌడ్ మహారాష్ట్రలో తాడిచెట్టు మీద నుండి అదుపు తప్పి పడిపోయి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి హరీష్ రావు రూ. 50,000 రూపాయలు ఆర్థిక సాయం చేయగా చిన్నకోడూరు ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, వెలేటి రాధాకృష్ణ శర్మ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అంద చేశారు.

రైల్వేస్టేషన్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలే



నవ తెలంగాణ కొమురవెల్లి

మల్లన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం కొమరవెల్లి కమాన్ వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్‌గౌడ్ విమర్శించారు. శనివారం కొమరవెల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం కమాన్ వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటును స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి , జిల్లా మంత్రి హరీష్ రావు , రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేశారని, ఇటీవల రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ కొముర‌వెల్లి కి వచ్చిన సందర్భంగా హాల్టింగ్ స్టేషన్ ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి వదిలేశారని వాపోయారు.మూడు రోజుల క్రితం జిల్లా బిజెపి నాయకుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు రైల్వే స్టేషన్ ఆవశ్యకతను వివరించడంతో వెంటనే హాల్టింగ్ స్టేషన్ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రైల్వే అధికారులను ఆదేశించారని తెలిపారు. అనంతరం బండి సంజయ్, మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండ్యాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొడుగం కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు స్వాములపల్లి బిక్షపతి, ఘనబోయిన శ్రీనివాస్, సానాది కరుణాకర్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధి గొల్లపల్లి ఆంజనేయులు,బూత్ అధ్యక్షులు కొంతేమ్ రాజు,దేశెట్టి కృష్ణ, మద్దికుంట కరుణాకర్,నాయకులు కటకం అమరేందర్ ఎక్కల దేవి శ్రీనివాస్ యాదవ్, బైరి రాజేందర్ యాదవ్, గోనె భాస్కర్, బసవరాజు నరేష్, ఎక్కలదేవి ప్రశాంత్ యాదవ్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో పిల్లల జ్ఞానోదయంపై పరిశీలన



నవ తెలంగాణ- గజ్వేల్

మండల గజ్వేల్ మండలం జాలిగామాలో అంగన్వాడీ సెంటర్ ఒకటి, రెండు, మూడు కలిసి రెండో సెంటర్లో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. పిల్లల పరిశీలన అభివృద్ధి ఈసీసీ ఈ అసైన్మెంట్ జరిగింది .ఒకటి నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు అసైన్మెంట్ కార్స్ ఇచ్చి రిజిస్టర్ గురించి అవగాహన కల్పించారు. పిల్లల మైండ్ మెచ్యూరిటీ ఎలా ఉందని అధికారులు పరిశీలించారు. ఏ విధంగా చదువుతున్నారు వారి పెరుగుదల మైళ్ళు రాళ్లు ఏ విధంగా ఉంటుంది అనేది వారి చేతి వేళ్ళు చిన్న కండరాళ్లు పెద్ద కండరాలు శారీరకంగా ఎలా ఉన్నాయని పరిశీలించారు. సామూహిక వ్యక్తిగత భావోద్వేయంగా మేధావికాసం భాష నేర్చుకునే రీతులు బడికి సంసిద్ధత అనే అంశాల గురించి చెప్పారు. ఎంపీటీసీ బూరుగుపల్లి రాజిరెడ్డి ఏఎన్ఎం అనిత, ఏఎన్ఎం స్నేహ, విలేజ్ సెక్రటరీ రూప ,అంగన్వాడి టీచర్స్ అనిత, సునీత, జయమ్మ ఏ డబుల్యు హెచ్ ఐ లవ ,రాజమ్మ ,రాజేశ్వరి పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

సిద్దిపేటలో దొమ్మాట ఆటో కార్మికుడి మృతి

నవ తెలంగాణ-దౌల్తాబాద్

సిద్దిపేటలో దొమ్మాట గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామానికి చెందిన కొమ్ము నరసింహులు(25), అతని చిన్నమ్మ కుమారుడు భూంపల్లి-అక్బర్‌పేట మండల పరిధిలోని కాజీపూర్ గ్రామానికి చెందిన కిషన్ కలిసి శుక్రవారం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం స్వగ్రామానికి వస్తుండగా బూరుగుపల్లి చౌరస్తాకు వచ్చే ముందు ద్విచక్ర వాహనంలో కిషన్ ఇంధనం పోయించుకున్నాడు. రోడ్డు మార్గం తెలియక రామునిపట్ల గ్రామ సమీపంలో ప్రమాదానికి గురయ్యాడు. సెలఫోన్ ఆధారంగా కిషన్‌గా గుర్తించి ఆయన మామ వచ్చి తీసుకెళ్లారు. మార్గమధ్యంలో నరసింహం కోసం వెతికినా కనిపించకపోవడంతో దొమ్మాటకు వెళ్లిపోయాడనే ఉద్దేశంతో కాజీపూర్



వెళ్లిపోయారు. శనివారం ఉదయం హోటల్ వద్ద ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన కుర్చీపై కూర్చుని నర్సింలు గుండెపోటుతో మృతి చెందాడు. జేబులో ఉన్న ఆస్పత్రి చిట్టి ఆధారంగా దొమ్మాటవాసిగా గుర్తించి దౌల్తాబాద్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డికి సమాచారం అందించారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య రేఖ ఆరు నెలల కుమారుడు ఉన్నారు.

ముదిరాజ్ భవన్‌కు రూ.25 లక్షలు మంజూరుపై హర్షం

నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ భవన్‌కు రూ.25 లక్షలు మంజూరు చేయడం పట్ల ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ద్వారా (డిఎంఎఫ్ టి నిధులు) రూ.25 లక్షలు మంజూరైనట్లు దుబ్బాక ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాడబోయిన రాజు తెలిపారు. శనివారం బండ ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి ల చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీని అందుకున్నామన్నారు. ఈ సందర్భంగా వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముదిరాజ్ సమాజం నాయకులు దుబ్బాక పెద్దమ్మ దేవాలయం ఎదుట సీఎం కేసీఆర్,జిల్లా మంత్రి హరీష్ రావు,బండ ప్రకాష్,కొత్త ప్రభాకర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలభిషేకం



చేశారు. ముదిరాజ్ సమాజం సభ్యులు పాల్గొన్నారు.

పార్టీ సిద్ధాంతాలు తెలియని వారితో పార్టీకి ముప్పే

నవ తెలంగాణ - సిద్దిపేట

పార్టీ సిద్ధాంతాలు తెలియని వారిని పార్టీలో చేర్చుకోవడం ఏ రోజుకైనా పార్టీకి ముప్పే అని సిద్దిపేట అర్బన్ మండల బిజెపి అధ్యక్షుడు నరసింహారెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు మల్లం గారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల బీజేపీలో చేరిన చక్రధర్ గౌడ్ తీరుపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపిస్టులని పార్టీలో చేర్చుకుని ఏం సందేశం ఇద్దామని అనుకుంటున్నారనీ, ధర్మాన్ని, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నమ్ముకున్న మాకు ఇలాంటి నీచులను పార్టీలో చేర్చుకోవడం దురదృష్టకరం అన్నారు. మా మండలంలో పార్టీ కార్యక్రమాలకు మాకు సమాచారం ఇవ్వకుండానే చక్రధర్ గౌడ్ ఇష్టారాజ్యంగా పార్టీ కార్యక్రమాలు చేస్తున్నాడని మండిపడ్డారు. పార్టీ నియమాల ప్రకారం జిల్లా అధ్యక్షునికి, మండల అధ్యక్షునికి, బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందనీ, ఇవి ఏవీ చక్రధర్ గౌడ్ పాటించడం లేదని అన్నారు. ఎమ్మెల్యే



టికెట్ తనదే అని చెప్పుకుంటూ నియోజకవర్గంలో తిరుగుతున్నాడని అన్నారు. యువకులను డబ్బులతో ప్రలోభాలకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్న చక్రధర్ గౌడ్ పై బిజెపి పార్టీ నాయకులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మరో రెండు రోజుల్లో చక్రధర్ గౌడ్ తీరు మార్చుకోకపోయినా, పార్టీ అధిష్టానం చర్యలు చేపట్టకపోయినా మేము ఏ నిర్ణయమైనా తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్ రెడ్డి, శ్రీనివాస్, ముబిన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట నలుదిశలా అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నదని, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. చిన్న కోడూరు మండలం గోనెపల్లి గ్రామం నుండి 20 మంది యువకులు బీజేపీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో మంత్రి సమక్షంలో క్యాంప్ కార్యాలయంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధి లో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని , సాగు త్రాగు నీటి గోస తీర్చిన గొప్ప కార్యం చేసుకున్నామన్నారు. రంగనాయక సాగర్ తో సిద్దిపేట ను మరో కోనసీమ గా మార్చుకున్నామనీ, మండే ఎండల్లో నిండు కుండల్లా చెరువులు, చెక్ డ్యామ్ లు మత్తళ్ళు దుంకుతున్నాయని అన్నారు. కార్యాకర్తలను కాపాడుకుంటా, అందరికి కుడి ఎడమ గా గుర్తింపు ఉంటుందని, ప్రతి కార్యకర్త కు సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, ఎంపీపీ మణిక్య రెడ్డి, పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీను, పాపయ్య, రవీందర్ రెడ్డి , సర్పంచ్ స్వరూప ఎల్లా గౌడ్, ఎంపీటీసీ పద్మ మలేశం, గ్రామ



పార్టీ అధ్యక్షుడు అమర్ పాల్గొన్నారు.